సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




బుధవారం 4, సెప్టెంబర్ 2024 8 పేజీలు

# కిన్నెరసాని వాగులో ఇద్దరు వ్యక్తులు గల్లంతు

## పోలీసుల గాలింపు ఇద్దరి మృతదేహాల లభ్యం





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు సోమవారం రాత్రి కిన్నెరసాని వాగులో గల్లంతు అయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కోరం వెంకటేశ్వర్లు(30), దొడ్డా సాయి (25)లు గుండాల వైపు నుంచి ద్విచక్ర వాహనంపై లచ్చగూడెం వస్తుండగా ఆళ్ళపల్లి, టేకులపల్లి మండలాల మధ్యలోని రాయిపాడు-మొట్లగూడెం మధ్యలోని కిన్నెరసాని వంతెన పైనుంచి దాటు తుండగా వరద ఉధృతికి వాగులో గల్లంతయ్యారు.

2వ పేజీలో...



- తనకు ప్రాణ భయముందని వైద్యుడి ఆవేదన
- బెదిరించిన ఎలాంటి వారినైనా వదిలిపెట్టొద్దు
- ఎస్పీ తక్షణమే విచారణ చేపట్టాలని డిమాండ్

# డాక్టర్ శశిధర్‌కు బెదిరింపు ఫోన్ కాల్స్

మణుగూరు, సూర్య ( మేజర్ న్యూస్ ) - వైద్యో నారాయణో హరి... వైద్యులను దేవుళ్లతో సమానంగా భావిస్తారు... అలాంటిది ఆ దేవుళ్లను కొంత మంది రాక్షసుల వలే తమ తమ టార్గెట్స్ కోసం ముడుపులు ఇవ్వాల్సిందేనంటూ గుండెను పదిలంగా చూసుకునే ఓ డాక్టర్ ను తరచుగా ఫోన్ కాల్స్ చేసి వేధిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని శ్రీ సాయి మమత హాస్పిటల్ కు చెందిన ప్రముఖ వైద్యులు శశిధర్ సెల్ఫీ వీడియో రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆ డాక్టర్ ఆవేదనను ఒక ఛానల్లో ప్రశ్నించిన కొద్ది నిమిషాలకి పలువురు ప్రముఖులు ఆ ఛానల్ ప్రతినిధికి కాల్ చేసి తమ గొంతును వినిపించారు. దీంతో పేదల వైద్యుడు శశిధర్ ను వేధింపులకు గురిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవానిశంకర్ తో పాటు పలువురు డిమాండ్ చేస్తున్నారు.

2వ పేజీలో...



# ఉజ్వల భవిష్యత్తు ఉన్న శాస్త్రవేతను కోల్పోయాం..

## డాక్టర్ అశ్వినికి నివాళ్లు అర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి..

## యువ శాస్త్రవేత్త అశ్విని కుటుంబాన్ని ఆదుకుంటాం - సీఎం

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్3)తన సొంత గ్రామం గంగారంతండా నుండి హైదరాబాద్ విమానాశ్రాయానికి కారులో వెళ్తూ ఆకేరు వరద ఉధృతిలో కొట్టుకపోయి మృతి చెందిన యువశాస్త్రవేత డాక్టర్ నూనావత్ అశ్విని,అమె తండ్రి నూనావత్ మోతీలాల్ కుటుంబాన్ని మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి పరామర్శించారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గంగారంతండాలోని డాక్టర్ అశ్విని నివాసానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కలిసి వెళ్ళిన సీఎం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఘటన తీరుతెన్నులు డాక్టర్ అశ్విని గురించి కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.

2వ పేజీలో...



# సింగరేణిలో జీఎంల పోస్టులకు పైరవీలు షురూ

- సింగరేణిభవన్, మంత్రుల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- ఆదాయ వనరులున్న జీఎం పోస్టులకై ఆరాటం
- కీలక పదవుల్లో మహిళలకు అవకాశం ఇవ్వరాదంటున్న కార్మిక సంఘాలు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిలో జనరల్ మేనేజర్ల పోస్టుల కోసం గత కొంతకాలంగా ఆశావాహులు పైరవీలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే జీఎం పోస్టులలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరితోపాటు మరికొంతమంది ఎలాగైన జీఎం పోస్టులు దక్కించుకోవాలని ఆరాట పడుతున్నారు. జీఎం పర్సనల్ ఐఆర్‌పిఎం-సెక్యూరిటీగా ఉన్న దీక్షితులు రిటైర్డ్ అయ్యారు. ఆయనతో పాటు ప్రధాన జీఎం పోస్టుల్లో ఉన్న శ్యామ్యూల్ సుధాకర్ ఈ పోస్టులో మరింతకాలం కొనసాగలేనంటూ ఆరోగ్యపరంగా కూడా ఇబ్బందికరంగా ఉందని యాజమాన్యానికి లేఖను పంపినట్లు తెలుస్తోంది.

2లో

# బి.ఆర్.ఎస్ నేతలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం







- నిందితులను కఠినంగా శిక్షించాలి
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయి
- బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- మున్నేరు బాధితులను రూ. 2 లక్షల నష్టపరిహారం చెల్లించాలి
- బీఆర్ఎస్ హయాంలో మంజూరు అయిన వాల్ ను యుద్ధప్రాతిపదికన నిర్మాణం చేయాలి
- వరద ముంపు లో చనిపోయిన కుటుంబానికి రూ. 25 లక్షలు ఇవ్వాలి
- మున్నేరు బాధితులను పరామర్శించేందుక వెళ్లితే దాడులు చేస్తున్నారు
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

వివరాలు 2లో..

# డాక్టర్ శశిధర్‌కు బెదిరింపు ఫోన్ కాల్స్

మొదటి పేజీ తరువాయి





మణుగూరు పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు శశిధర్ పేదల పాలిట దేవుడని అలాంటి గొప్ప వ్యక్తిని బెదిరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం నేటి గదర్ ప్రతినిధితో మాట్లాడారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుంచి అనేక కష్టాలు ఎదుర్కొని డాక్టర్ పట్టా పుచ్చుకొని మరలా అదే ఏజెన్సీకి సేవ చేస్తున్న డాక్టర్ శశిధర్ ను భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. డాక్టర్ శశిధర్ కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద తలపెట్టిన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ విచారణ చేపట్టాలని మణుగూరు వైద్యుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించాలని కోరారు. లేని యెడల మణుగూరులో వైద్యం చేయడానికి ఏ ఒక్క వైద్యుడు రాని పరిస్థితి ఉత్పన్నం అవుతుందని అన్నారు.

**ఫారెన్ వెళ్లాల్సినోడ్ని... సొంతూరులో సేవ కొరకు...**

**తన ప్రాణ స్నేహితుడు పిలుపుతో ఆగిపోయిన వైద్యుడు శశిధర్**

గుండె సంబంధిత వ్యాధులకు విదేశాల్లో మంచి గుర్తింపు ఉంది. అక్కడితో పోల్చుకుంటే ఇండియాలో చాలా తక్కవ క్రేజ్ ఉందని చెప్పాలి. అలా అని తాను కూడా అందరిలా చదువు పూర్తి చేసుకొని విదేశాలకు వెళ్లేందుకు సుముఖత చూపుతున్న సమయంలో తన ప్రాణ స్నేహితుడు గోపాల్ తనకు గుండె నొప్పి వస్తుందని శశిధర్ కు ఫోన్ చేయగా తన గుండె తరుక్కు పోయిందని కన్నీళ్ల పర్యంతమయ్యారు. అందరూ పట్టణాలకు, నగరాలకు, విదేశాలకు బయలు దేరితే పల్లె గుండెలు ఏమి కావాలని తమ బాధను వ్యక్తం చేశారు. దీంతో అప్పుడే తాను విదేశాలకు వెళ్లే పనిని పక్కన పెట్టి తన సొంతూరులోనే వైద్య సేవలు అందిద్దామని ఫిక్స్ అయ్యారు. అనుకుందే తడువుగా మణుగూరులో శ్రీ మమత హార్ట్ స్పెషలిస్ట్ హాస్పిటల్ ను తెరిచారు. ఇలా కొంత కాలం సవ్యంగానే గడిచిపోతున్న క్రమంలో కొంతమంది ఈజీ మనీ కోసం టార్గెట్లు అంటూ తమకు డబ్బులు ఇవ్వాల్సిందే నంటూ ఫోన్ కాల్స్ చేసి బెదిరింపులకు దిగినట్లు ఆందోళన చెందుతున్నారు. ఇలా చేస్తే భవిష్యత్తు లో వైద్య రంగంలో వెళ్లాలంటే యువత భయ పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఇలాంటి వారిని జిల్లా స్థాయి అధికారులు రంగంలోకి దిగి కూకటి వేళ్లతో నలిపి వేయాలని పలువురు నాయకులు, విద్యావంతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మణుగూరులో డిఎస్పి రవీందర్ రెడ్డి ని పట్టణ డాక్టర్లు , మెడికల్ షాప్ అసోసియేషన్. పట్టణ వ్యాపారస్తులు కలిసి ఆ వైద్యుడి కి బాసటగా నిలిచారు. ఇందుకు స్పందించిన డీఎస్పీ మీరు పిటిషన్ ఇస్తే బెదిరింపులకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకుంటాం భరోసా ఇచ్చారు.

# బి.ఆర్.ఎస్ నేతలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**ఖమ్మం,(సూర్య బ్యూరో):** ఖమ్మం వరద ముంపు ప్రాంతాల్లో అందుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందిందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. మంగళవారం ఖమ్మం నగరంలో మున్నేరు పరివాహక ప్రాంతాలను సందర్శించి తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి మాట్లాడారు.... ఖమ్మం నగరంలో మున్నేరు వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వహించినట్లు కనిపిస్తుందన్నారు. వాతావరణ శాఖ అధికారులు గత మూడు రోజుల నుంచి హెచ్చరిస్తున్న జిల్లాలో ఉన్న మంత్రులు ఏం చేశారని ప్రశ్నించారు. వరద వచ్చి మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు సరైన చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ పని తీరు కు ఇదే నిదర్శనమన్నారు. ఖమ్మం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి సమీక్ష సమావేశంలో నష్టాలను అంచనా వేయకుండా ఉపన్యాసాలు ఇచ్చి వెళ్లారని ఆరోపించారు. మున్నేరు ప్రాంతంలో చూసే ఏడుపు వచ్చే సంఘటనలు కనిపిస్తున్నాయని, ఇప్పటి వరకు ఎలాంటి సహాయక చర్యలు చేపట్టలేదన్నారు. మంచినీటి, కరెంట్, శానిటేషన్ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని మాకు చెప్పడం జరిగిందన్నారు. మున్నేరు ముంపు ప్రాంతాలకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చి తక్షణమే రూ 10 వేల రూపాయలు ప్రకటించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రతి ఇంట్లో రూ. 2 నుంచి రూ. 5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు. మూడు రోజుల గడుస్తున్న పూర్తి స్థాయిలో కరెంట్ వ్యవస్థను పునరుద్ధరించలేదని ఆరోపించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే రేవంత్ రెడ్డి, సీతక్క వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలని చెప్పారని, ఇప్పుడు మేము అదే చెప్తున్నాం.. మీరు చెప్పిన రూ.25 లక్షలు ఇప్పుడు చనిపోయిన వారి కుటుంబాలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 30 మంది చనిపోతే, రాష్ట్ర ప్రభుత్వం 16 మంది చనిపోయారని నివేదిక విడుదల చేయడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీకి 8, బీజేపీకి 8 సీట్లు ఇచ్చిన వారు వరద ముంపు బాధితులకు ఇచ్చింది గుండు సున్నా అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున విపత్తులు సంభవించినప్పుడు ఎందుకు బీజేపీ ఎంపీ మౌనం వహిస్తున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలను ఢిల్లీకు తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. చనిపోయిన కుటుంబాలకు రూ. 25 లక్షలు, మున్నేరు ముంపు బాధితులకు రూ. లక్షలు నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రాంతాల్లో తక్షణమే చర్యలు తీసుకొని ప్రజలను సురక్షితంగా వారి వారి ఇళ్లల్లోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, వివేకానంద గౌడ్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తు ఉన్న శాస్త్రవేతను కోల్పోయాం..









మొదటి పేజీ తరువాయి

తండ్రి నూనానత్ మోతీలాల్ తన ఇద్దరు పిల్లల భవిష్యత్తుకు సరైనా గూడుకూడా లేకుండా సర్వం దారపోశారని అశ్విని తల్లి నేజీ దుఖాన్ని దిగమింగుతూ సీఎంకు వివరించింది.తన సోదరుడి వివాహ నిశ్చితార్థానికి వారం రోజులు సెలవుపై వచ్చిన ఆమె వరదలకు ఆహుత్కెందని విలపిస్తూ సీఎం వివరించింది. తల్లిదండ్రులకు ఇల్లు కట్టిస్తానని చెప్పిన బిడ్డ ఇంటిని కట్టించకుండానే వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేసింది.

**అశ్విని కుటుంబాన్ని ఆదుకుంటాం... సీఎం**

వరద ఉధృతిలో కొట్టుకపోయి మృతి చెందిన సైంటిస్ట్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కుటుంబంలో అశోక్‌కుమార్ పంచాయతీరాజ్ శాఖలో ఏఈఈలో సెలక్ట్ అయ్యారని మంగళవారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హైదరాబాద్ వెళ్ళాడు. అతనికి గ్రూపు%-%1 స్థాయి ఉద్యోగం కల్పించాలని, పునాదులకే పరిమితమైన ఇంటి నిర్మాణం పూర్తి చేయించాలని, కుటుంబానికి రూ.5 కోట్లు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కుటుంబ సభ్యులు సీఎం కోరారు. దీనిపై స్పందించిన సీఎం సంస్మరణ కార్యక్రమాలు అయిన అనంతరం హైదారాబాద్ వచ్చి తనను కలవాలని కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణంపై మంత్రి పొంగులేటిని చూడాలని సూచించారు. సీఎం వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, మార్క్‌ఫెడ్ మాజీ ఉపాధ్యక్షులు బుర్ర రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), పెద్దబోయిన ఉమాశంకర్, గుగులోత్ శ్రీను, దారావత్ వినోద్ తదితరులు పాల్గన్నారు.

**పోలీసు దిగ్భంధంలో గంగారంతండా**

సీఎం పర్యటన సోమవారం రాత్రి ఖరారు కావటంతో పోలీసులు సీఎం పర్యటనకు భారీ బందోస్తు ఏర్పాటు చేశారు. గంగారంతండాను పోలీసులు దిగ్బంధించి ఫోర్ వీలర్ వాహనాలను గేటుకారేపల్లి లోనే అడ్డుకోని బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నారు. గంగారంతండా వెళ్ళటానికి 3 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సి వచ్చింది. ద్విచక్రవాహనాలను సైతం గ్రామానికి కిలోమీటరు దూరంలోనే అపారు. విలేకరులను సైతం వెళ్లనీయక పోవటంతో పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ జోక్యం చేసుకోని మీడియాను లోనికి అనుమతి ఇచ్చారు.

# వినాయక చవితి విగ్రహ ఏర్పాటుకు పోలీస్ పర్మిషన్ తప్పనిసరి

**గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి**

**పాల్వంచ రూరల్ ఎస్ఐ సురేష్...**




**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)** - మండలంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని పాల్వంచ రూరల్ ఎస్ఐ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ మండపాల కోసం ముందుగా వారు ఏర్పాటు చేస్తున్న గణేష్ ప్రతిమ ఎత్తు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమగ్నం తేదీ ప్రదేశం మొదలగు సమాచారం తెలంగాణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://police-portal.tspolice.gov. in/index.htm ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలు నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారన్నారు. అలాగే గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ మైకు పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని, విద్యుత్ వారి పర్మిషన్ తీసుకోవాలని, మండలంలో ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు జరగాలని ఎటువంటి గొడవలు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.

# కిన్నెరసాని వాగులో ఇద్దరు వ్యక్తులు గల్లంతు

మొదటి పేజీ తరువాయి

సమాచారం తెలుసుకున్న టేకులపల్లి మండలం, బోడు, ఆళ్ళపల్లి పోలీసుల సహకారంతో విస్తృతంగా లచ్చగూడెం పరిసర గ్రామాల ప్రజలు మంగళవారం గాలించారు. స్థానికులు, గజ ఈతగాళ్లు రంగంలోకి దిగి కిన్నెరసాని వాగు వెంట పరిశీలించుకుంటూ వెళ్లగా చింతకుంట సమీపంలో సాయి మృతదేహం లభ్యం అవ్వగా, మరికొంత దూరంలో వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. దొడ్డ సాయి భార్య ప్రస్తుతం గర్భవతి కాగా, వెంకటేశ్వర్లు కు భార్య, ఏడాది వయసు ఉన్న కూతురు ఉన్నారు. ఇద్దరు వ్యక్తులు గల్లంతై చివరకు మృతదేహాలు లభ్యం కావడంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు. గాలింపు చర్యల్లో బోడు ఎస్సై శ్రీకాంత్, ఆళ్ళపల్లి ఎస్సై రతీష్ తమ సిబ్బందితో పాల్గొన్నారు. సంఘటన ప్రాంతాన్ని కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్ సందర్శించారు.

# ఒక్కడే.. తానై ముందడుగయ్యాడు

**ఆయనఎవరు?**

**ఆయనే చేతన్ మీ సేవ నిర్వాహ కు లు భూక్య రంజిత్ నాయక్...**

**పలువురు ప్రపంశ లు కురిపించిన వైనం...**




**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)–** ఎవరో వస్తారని..ఏదో చేస్తారని ఎదురు చూడలేదు.. ఆ ఒక్కడు..తానై ముందడుగయ్యాడు చేతన మీసేవ రంజిత్ నాయక్. భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆర్అండ్‌బి రహదారి,సిపిఐ ఆఫీస్ కు వెళ్లే దారిలో రోడ్డు పై పెద్ద గోతులు ఏర్పడాయి . గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆ గొయ్యి ఇంకా పెరిగింది. నిండి ఉన్న వర్షపు నీటితో ఆ గొయ్యి కనపడక ద్విచక్రవాహనదారులు, పాదాచారులు పడి గాయపడ్డ సందర్భాలు ఉన్నాయి. దీనిని గమనించిన చేతనా మీ సేవా నిర్వహకుడు భూక్యా రంజిత్ నాయక్ ముందుకు కదిలి వచ్చాడు. రిక్షా తో మట్టి తెప్పించి,భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు భూక్యా మాన్ సింగ్ ,భద్రాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బానోత్ బాసు ,ధరావత్ భాస్కర్ ల సహాయంతో ఆ గుంతలను మట్టితో నింపారు . ఇది తాత్కాలికమే అయినప్పటికీ అధికారులకు కనువిప్పు కలిగే విధంగా ఉపశమనం కలిగించాడు. ఇప్పటికైనా సదరు శాఖ అధికారులు స్పందించి శాశ్వత మరమత్తు పనులను చేపట్టాలని కోరుతున్నాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాన్‌సింగ్,భాస్కర్,బాసు, గౌడబనేని చందు పాల్గొన్నారు.

## గోదావరి లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఆర్డీవో, ఐటిడి ఏ కార్యాలయలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు.**

**భద్రాచలం ఐటీడీఏ పిఓ...**



**భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్)–** గోదావరి వరదల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.ఎగువ ప్రాంతాలలో కురిసే భారీ వర్షాలతో భద్రాచలంవద్ద గోదావరి ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని కనుక ముందు జాగ్రత్తగా గోదావరి ముంపునకు గురికానున్న లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. గిరిజన గ్రామాలలోని వరద ముంపునకు గురి అయ్యే ప్రజలు ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని అలాగే గ్రామాలలోని ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయం భద్రాద్రి కొత్తగూడెం 9392919743, భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం 7995268352, సబ్ కలెక్టర్ కార్యాలయం 08743-232444, 7981219425 వరదల కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని పిఓ సూచించారు.

## గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**విగ్రహ ఏర్పాటు కోసం పోలీస్ అనుమతి తప్పకుండా తీసుకోవాలి**

**కొత్తగూడెం త్రీటౌన్ సీఐ శివప్రసాద్**




**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం 3 టౌన్ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని కొత్తగూడెం త్రీటౌన్ సిఐ శివప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో ఒక ప్రకటనలో తెలిపారు. సిఐ మాట్లాడుతూ గణేష్ మండపాల కోసం ముందుగా వారు ఏర్పాటు చేస్తున్న గణేష్ ప్రతిమ ఎత్తు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమగ్నం తేదీ ప్రదేశం మొదలగు సమాచారం తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలు నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారు అని అన్నారు. అలాగే గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ మైకు పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని, డీజేలు అలాగే విద్యుత్ వారి పర్మిషన్ తీసుకోవాలన్నారు. మండలంలో ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు జరగాలని ఎటువంటి గొడవలు జరగకుండా యువత, కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకొనీ ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం నిలిపివెయ్యాలి

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, అధికారులకు కాలనీ ప్రజలు వినతి...**

**స్పందించిన స్థానిక ఎమ్మెల్యే..**

**సెల్ టవర్ పనులు ఆపాలని అధికారులకు ఆదేశాలు..**






**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)–** జనావాసాల మధ్య నిర్మించే సెల్ టవర్‌ను తక్షణమే నిలిపి వేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధికారులను ఆదేశించారు. భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ లో సెల్ టవర్ నిర్మించేందుకు సెల్ కంపెనీ వారు ప్రయత్నించడంతో స్థానిక ప్రజలు సెల్ టవర్ నిర్మాణం ఆపాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు , మండల తహసిల్దారు కు, గ్రామపంచాయతీ ఈవోకు వినతిపత్రం అందచేశారు.ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వెంటనే బాధితుల సమక్షంలోనే గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావుకు ఫోన్ చేసి తక్షణమే సెల్ టవర్ పనులను నిలిపివేయాలని ప్రజల అనుమతి లేకుండ ఎటువంటి నిర్మాణాలు చేపట్ట వద్దని హెచ్చరించారు.

### సెల్ టవర్ నిర్మాణం కోసం ప్రజల అనుమతి తప్పనిసరి - సిపిఎం డిమాండ్

జనవాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం చేపట్టాలి అంటే ఆ ప్రాంత ప్రజల అనుమతి తప్పనిసరి గా ఉండాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. భద్రాచలం పట్టణంలో ఉన్న జగదీష్ కాలనీలో ప్రజల అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మించేందుకు సెల్ కంపెనీ వారు ప్రయత్నిస్తున్నారని, తక్షణం టవర్ నిర్మాణం పనులను నిలిపివేయాలని లేకుంటే ప్రజా ఆందోళనకు గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.స్థానిక ప్రజల అనుమతి లేకుండ 80 అడుగుల ఎత్తు సెల్ టవర్ నిర్మాణం చేపట్టడం ప్రజా ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉందని,అన్నారు. పేదలు మధ్యతరగతి ప్రజలతో పాటు అన్ని సామాజిక వర్గాల ప్రజలు నివాసముంటున్న వారి మధ్య సెల్ టవర్ నిర్మిస్తే సెల్ టవర్ రేడియేషన్ ద్వారా ప్రజల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, 80 అడుగుల ఎత్తు నిర్మించే సెల్ టవర్ గాలి దుమ్ములకు కూలిపోతే చుట్టూ ఉన్న గృహాలపై పడే ప్రమాదం ఉందని బడా బాబులు నిర్మాణానికి తలపెట్టిన ఈ సెల్ టవర్ ను వెంటనే నిలిపి వేయాలని, స్థానిక ప్రజల అనుమతి లేకుండ సెల్ టవర్ నిర్మాణం చేపట్ట రాదని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలకు సిపిఎం అండగా నిలబడి పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్ కాలనీ ప్రజలు అంబోజిరత్నం, నాగమణి, బోడ మని, గడ్డం శివ, హరీష్, మహేష్, సుశీల, కనక రత్నం, ప్రియాంక, వసంత, ముత్యాలు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యం ముందు తరాలకు ఆదర్శం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**చుంచుపల్లి,సూర్య(మేజర్‌న్యూస్) –** సాహిత్యం భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం అనందఖనిలోని టీచర్స్ ట్రైనింగు సెంటర్‌లో తెలంగాణ సాహిత్య పరిషత్ హైదారాబాద్ వారు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా చరిత్ర ను గ్రంథ స్థం చేసి భా వితరాలకు అందించడం శుభదాయకమన్నారు. జిల్లా లో ఎంతో సాహిత్యం, చరిత్ర ఉందని దానిని విద్యార్థులకు ఉపాధ్యాయులే అందించాలని సాహిత్యం ద్వారా విద్యార్థుల లో మంచి నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి యం వెంకటేశ్వరాచారి, సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జుర్రు చెన్నయ్య, నవభారత్ వైస్ ప్రెసిడెంట్ శే ఖర్ బాబు, జిల్లా




మానిటరింగ్ అధికారి గ్రంథ కన్వీనర్ డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు, కోర్ కమిటీ సభ్యులు, రచయితలు, పాల్గొన్నారు.

## బర్ల పెంట రింగుల బ్రిడ్జి చెత్తను తొలగింపు



**పర్యవేక్షించిన వార్డ్ కౌన్సిలర్ ఎలమందల వాసు వీణ**

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా ఇల్లందు మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డులో గల బర్ల పెంట రింగుల బ్రిడ్జిలో చెట్లు,పిచ్చి మొక్కలు చెత్తాచెదారం అడ్డుపడడంతో బ్రిడ్జి పైనుండి వర్షపు వరద ఉప్పొంగిపోయి ఇళ్లలోకి నీరు చేరింది. వర్షపు నీరు తగ్గుదల పట్టడంతొ ప్రమాదకర పరిస్థితిని అంచనా వేసిన అవార్డు కౌన్సిలర్ ఎలవందల వాసు వీణవెంటనే ప్రోక్లైన్ తెప్పించి రింగుల బ్రిడ్జిలోని చెత్తనంతా మున్సిపల్ సిబ్బందితో తీసి వేయించడంతో వరద నీరు సాఫీగా పారింది. మళ్లీ వర్షం కురిసినప్పటికీ ఇండ్లలోకి నీరు పారే పరిస్థితి లేదని అవార్డు కౌన్సిలర్ ఎలమందల వాసు ప్రజలకు భరోసానిచ్చారు. బ్రిడ్జి దగ్గర ఉన్న నివాస ఇండ్లలోకి వర్షపు నీరు చేరుతుందా లేదా అనే విషయాన్ని ముందస్తుగానే పసిగట్టి నివారణ చర్యలు తీసుకుంటున్నామని అవార్డు కౌన్సిలర్ ఎలమందల వాసువీణ తెలిపారు.

## చేకూరి ఈశ్వరయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్**





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణంలోని ఇల్లందులపాడు నివాసి స్థానిక రెండవ వార్డుకు చెందిన చేకూరి ఈశ్వరయ్య ఇల్లు భారీ వర్షాల కారణంగా కూలి పోయిందని, బట్టబయలుగా ఉన్న ఇంటిలో నివసించలేని విధంగా మారి పోయిందని ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆ ఇంటిని మంగళవారం సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేకూరి ఇల్లు ధ్వంసం అయిందని ఇంట్లో నివసించలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు తాసిల్దారు కోటా రవికుమార్‌కు చేకూరి కుటుంబాన్ని ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు, మాజీ వార్డు కౌన్సిలర్ ఎస్.కె సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి యాకూబ్, మేకల శ్యామ్ మాదిగ, రత్తారపు మల్లేశ్వరి, సాతెల్ల యాదగిరి, మలిపెద్ది కమల్, ఎస్కే యాకుబ్ పాషా, సిహెచ్ నాగేంద్ర వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యూజీ గడువు పెంపు

**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్) –** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యూజీ అడ్మిషన్ డేట్‌లను సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఓయ్ చిన్నప్పయ్య తెలిపారు. డా. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యూజీ అధ్యయన కేంద్రము 56 కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే వణిజ 2024 25 విద్యా సంవత్సరానికి యూజీ అడ్మిషన్ డేట్ లను సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. కావున విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గడువులోపు ఫస్ట్, సెకండ్, థర్డ్ ఇయర్ అడ్మిషన్లు పొందవలసిందిగా వారు కోరారు.

## పెట్రోల్ బంకు ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ఆర్డీవో



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** చంద్రుగొండ ఆర్టీసీ బస్టాండ్ లో బంకును ఏర్పాటు చేయుటకు రెవిన్యూ అధికారులకు ఆర్టీసీ అధికారులు చేసుకున్న దరఖాస్తును మంగళవారం కొత్తగూడెం రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డిఓ డి మధు పరిశీలించారు. బంకు నిర్మాణానికి సరిపడ స్థల వైశాల్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి సంధ్యారాణి, రెవిన్యూ ఇన్స్ పెక్టర్ ఎస్కే అక్బర్ బాబా, సీనియర్ అసిస్టెంట్ రఘు, సర్వేయర్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దానం చేసిన స్థలం బస్టాండ్ కోసమే ఉపయోగించాలి

### లేనిపక్షంలో మా స్థలం మాకు ఇవ్వండి

### స్థల దాత కాపుగంటి వెంకటలక్ష్మి, కాపుగంటి శేషు






**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** తన భర్త దానం చేసిన స్థలాన్ని కేవలం ఆర్టీసీ అవసరాలకే వినియోగించాలని స్థల దాత అయినటువంటి కాపుగంటి రంగయ్య బార్య కాపు గంటి వెంకటలక్ష్మి, అతని మనవడు కాపుగంటి శేషు, తహశీల్దార్‌ను కోరారు. మంగళవారం రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బి సంధ్యారాణిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ తన భర్త కాపుగంటి రంగయ్య 1991 వ సంవత్సరంలో చంద్రుగొంలో ఆర్టీసీ బస్టాండ్ లేక ప్రయాణికులు, గ్రామస్తులు, పడుతున్న ఇబ్బందులను గుర్తించి నేషనల్ హైవే కి పక్కన ఉన్న కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని ఆర్టీసీకి దానం చేయడం జరిగిందన్నారు.దానం చేసిన సమయంలోనే ఇది కేవలం ఆర్టీసీ బస్సులు కోసమే వినియోగించాలని, ఇందులో బస్టాండ్, క్యాంటీన్, టాయిలెట్లు మరుగుదొడ్లు, నిర్మించి ఆర్టీసీ ప్రయాణికులకు మండల ప్రజలకు ఉపయోగపడేలా అగ్రిమెంట్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఆ స్థలంలో మరే ఇతరత్రా కమర్షియల్ వ్యాపారులకు అద్దెలకు ఇవ్వవద్దని కూడా రాసి ఇవ్వడం జరిగిందన్నారు. కానీ నేడు ఆర్టీసీ అధికారులు స్థల దాతలను సంప్రదించకుండా కమర్షియల్ వ్యాపారాలకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. దీనిని స్థల దాతలుగా మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ స్థలాన్ని కేవలం ఆర్టీసీ ప్రయాణికులకు మండల ప్రయాణికుల అవసరాలకే వినియోగించాలి లేనియెడల తమ స్థలాన్ని తమకే ఇప్పించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి స్థల దాతల ఆశయాన్ని వమ్ము చేయకుండా చూడాలని ఆర్టీసీ బస్టాండ్‌ను అభివృద్ధి పరచాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే రైతులకు, ప్రజలకు నష్టం వాటిల్లింది









### కిన్నెరసాని ప్రాజెక్ట్ వల్ల నష్టపోయిన వారిని ఆదుకుంటాం

### ఇసుక మేట వేసి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### ఇండ్లుకోల్పోయిన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పిస్తాం

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

### పాల్వంచ మున్సిపాలిటీ, గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** కిన్నెరసాని ప్రాజెక్ట్ అధికారుల ముందస్తు హెచ్చరికలు జారీ చేయకుండా నిర్లక్ష్యం వహించడంతోనే వందలాది ఎకరాల పంట భూములు నీట మునిగాయని, అనేక ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీళ్లు చేరాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం రెండో రోజు అధికారులతో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని హమాలీ కాలనీ, ఇందిరానగర్ కాలనీ, తదితర లోతట్టు ప్రాంతాలు, మండల పరిధిలోని బసవతారక కాలనీ సోములగూడెం, రంగాపురం, నాగారం కాలనీ, నాగారం గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అధికార యంత్రాంగం అంతా తక్షణమే నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు సందర్శించిన సందర్భంలో దెబ్బతిన్న రోడ్లను, విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు సమాచారం అందించినప్పటికి సందర్శనకు గైర్హజరైన వివిధ శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రోడ్లు, విద్యుత్ పునరుద్ధరణపనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, పంటల నష్టంపై వ్యవసాయ అధికారులు తక్షణమే సర్వేచేపట్టి నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. పాల్వంచ పట్టణ, మండల జరిగిన ముంపు పరిస్థితులను గుణపాఠంగా తీసుకొని భవిష్యత్తులో ఎలాంటి నష్టం వాటిల్లకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నష్టపోయిన ప్రతికుటుంబాన్ని, రైతులను, ఇసుక మేట వేసి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, ఇండ్లుకోల్పోయిన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి, సాయిబాబు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డి సుధాకర్, కాంగ్రెస్ నాయకులు అయితా గంగాధర్, తహశీల్దార్ వివేక్, ఎంపిడీవో కె. విజయభాస్కర్, మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్, ఎంపీవో బి.నారాయణ, ఇరిగేషన్ శాఖ అధికారి దేవదాస్, చంద్రశేఖర్, రాథోడ్, విద్యుత్ శాఖ డీఈ నందయ్య, ఏఈ రవీందర్, పిఆర్డీఈ రామకృష్ణ, ఆర్అండ్ అధికారి డి. నాగేశ్వర్రావు, వ్యవసాయ శఖుఖ అధికారి శంభోశంకర, శఖూంతి, అటవీశాఖ అధికారి కృష్ణయ్య, సీపీఐ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, వైస్. గిరి, ఎస్‌ఏ రహిమాన్, కరీం, ఎస్ కే కాసిం, వల్లపు యాకయ్య, కొంగర అప్పారావు, లాల్ పాషా, మాజీ సర్పంచులు బాదావత్ శ్రీను, బుక్య విజయ్, మాలోత్ హరి, మాజీ ఎంపీటీసీ మోహన్ రావు, బాణాత్ రంజిత్, రామకృష్ణ, వేములపల్లి రాజశేఖర్ రవీందర్, ఆదినారాయణ, జర్పుల మోహన్, రంగారావు, వీరన్న, వెంకటరమణ, చంచల్పురి శీను, సాయిలు శీను, ప్రేమ్ కుమార్, ఎరుకుల వెంకటేశ్వర్లు, బాదావత్ శీను, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మెడల్స్ సాధించిన ఇల్లందు క్రీడాకారులు

### కృషి, పట్టుదలతోనే పతకాలను సాధించారు

### జిల్లా వెయిట్ లిఫ్టింగ్ కార్యదర్శి కావేటి రమేష్



**ఇల్లందు, సూర్య (మెజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర మహిళా, పురుషుల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఇల్లందు దుర్గా గోల్డెన్ జిమ్ కు సముచిత స్థానాలను లభించినట్లు జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కావేటి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం దుర్గ గోల్డెన్ జిమ్ ఆవరణలో జరిగిన అభినందన సభలో రమేష్ మాట్లాడారు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో ఈ పోటీలు జరిగాయని, గోల్డెన్ జిమ్‌కు చెందిన పట్టు శ్వేత గోల్డ్ మెడల్ సాధించిందని, ఈ విద్యార్థిని ప్రస్తుతం పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నదని తెలిపారు. అదేవిధంగా గోల్డెన్ జిమ్‌లో శిక్షణ పొందిన మరో క్రీడాకారిని కంబాల అశ్విని సిల్వర్ మెడల్ సాధించిందని, స్థానిక సాహితీ జూనియర్ కళాశాలలో చదువుతున్న సాయి శ్రీజ పాసి కొన్స్య పతకాన్ని సాధించారని తెలిపారు. అయితే వీరికి కోచ్ లుగా చీమల సుజాత, కావేటి రమేష్ లు వ్యవహరించారని తెలిపారు. దుర్గా గోల్డెన్ జింకు వచ్చిన క్రీడాకారులందరూ ఎంతో కృషి పట్టుదలతో శిక్షణ తెలిపారు.ఈ అభినందన కార్యక్రమంలో జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మోహనరావు, మహిళల కోచ్ చీమల సుజాత, గోపిక శ్రీనివాస్, కావేటి భార్గవ్, కావేటి నవీన్, సందీప్ పాసి, రాజ్ కుమార్, రాము, దయాకర్, బజరంగ్, కమల్ కిషోర్, తివారి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు బస్సు పాస్ మేళ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు ఇసనపల్లి శ్యాముల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం బస్ డిపో మేనేజర్ మలగం దేవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఎర్రగుంట గ్రామంలో సెప్టెంబర్ 5వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు సదరం ధ్రువీకరణ పత్రం జిరాక్స్, ఆధార్ జిరాక్స్, ఒక ఫోటో, ఆన్లైన్ చార్జి 50 రూపాయల తో రాగలరని తెలిపారు. దివ్యాంగులు ఈ బస్సు పాస్ తో రాష్ట్రంలోని అన్ని ఆర్డినరీ, ఎక్స్ప్రెస్ సర్వీసుల్లో 50 శాతం




రాయితీతో ప్రయాణించవచ్చని, ఏవైనా సమాచారం కొరకు 9959225959,9346728893,9010374644 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన దివ్యాంగులు వినియోగించుకోవాలని కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
స్థానిక కాంగ్రెస్ నాయ కులు లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను అందించారు. సత్తు పల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చొర వతో పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామంలో గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లోఉన్న సిఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారుల వివరాలు సిఎం రేవంత్ రెడ్డి మంత్రులు భట్టి, పొంగులేటి,తుమ్మల కు వివరించి మంజూరు చేయించి అందించారు. ఎమ్మెల్యే రాగామయి ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు బజ్జూరి రామకృష్ణ, కోడుమూరి శ్రీనివాసరావు లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, మేకతొట్టి కాంతయ్య,ఆచంటి శ్రీనివాసరావు, నాకు బండి ప్రభాకర్, భుక్యా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# పూకార్లు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు ..ఏస్సై

**–గణేష్ ఉత్సవాల నిర్వాహకులు సహకరించాలి..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్3)సోషల్ మీడియాలో, అసభ్యకరమైన, మతప రమైన పుకార్లు వ్యాప్తి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుం టామని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం అన్నారు. మంగళవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవటానికి నిర్వాహకులు సహకరించాలన్నారు.గణేష్ విగ్రహాల ఏర్పాటు పోలీసుల అనుమతి తీసుకోవాలని దానికి పోల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెబ్‌సైట్‌లో అన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.స్థలం యాజమాని నిరంభ్యతర సర్టిఫికెట్,రహదారులకు అడ్డం లేకుండా అన్ని అనుమతులు పొందిన తర్వాతేనే మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.మండపాల వద్ద డీజేలు నిషేదమని మైక్‌లు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకే వినియోగించాలన్నారు.మండపాల వద్ద ఎలాంటి ఘటనలు జరిగినా కమిటీలదే పూర్తి బాధ్యత అని హెచ్చరించారు.

# ఆపదలో ఆదుకునేది మన బిఆర్ఎస్

**– వరద ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించి,బాధితులకు నిత్యావసర సరుకును అందించిన : మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే కందాళ**



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి,రాజీవ్ గృహకల్ప కాలనీ నందు వరద ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించి,బాధిత కుటుంబాలను పరామర్శించి,నిత్యావసర సరుకును అందించిన మాజీ మంత్రులు హరీష్ రావు,జగదీష్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఎమ్మెల్యేలు కెపి వివేకానంద,పాడి కౌశిక్ రెడ్డి గారు,మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి,సండ్ర వెంకట వీరయ్య కందాళ ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు...

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

**– మధిర రూరల్ ఎస్.ఐ లక్ష్మీ భార్గవి**




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర మండల పరిధిలో గణేశ్ మండపాల ఏర్పాటు మొదలు నిమజ్జనం వరకు అన్ని నిబంధనలను పాటించడంతో పాటు, ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి ఒక ప్రకటనలో తెలియ జేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలంటూ ఆమె పలు సూచనలు చేశారు. గణేశ్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నిర్వాహకులు ఈ నెల 6వ తేదీ వరకు పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. వచ్చిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ఏ ప్రదేశంలో వినాయక మండపం ఏర్పాటు చేస్తారు? ఎప్పుడు, ఎక్కడ నిమజ్జనం చేస్తారు? ఏ దారి గుండా ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది? అనే పూర్తి వివరాలు దరఖాస్తులో పొందుపర్చాల్సి ఉంటుందన్నారు.గణేశ్ మండపాలు ఏర్పాటు చేసేందుకు ఎంచుకున్న స్థలానికి సంబంధించిన యజమానుల నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. వివాదాస్పద ప్రదేశాలతో పాటు యజమానులు అనుమతిం చకపోయినా ఆయా ప్రదేశాల్లో ఎట్టి పరిస్థితుల్లో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేయకూడదని తేల్చిచెప్పారు. సెల్లార్లు, కాంప్లెక్సుల్లో నిర్వహించే ఉత్సవాలకు కూడా పోలీసుల అనుమతులు తప్పనిసరి. అలాగే మండపాలకు సంబంధించి కరెంట్ కోసం విద్యుత్‌శాఖ నుంచి తప్పని సరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.గణేశ్ మండపాల వద్ద 2 స్పీకర్ బాక్సులకు మించి వాడకూడదని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ స్పీకర్ బాక్సుల వినియోగంపై నిషేధం విధించారు తెలియజేశారు. మండపాల వద్ద వాలంటీర్లు బ్యాడ్జీలు ధరించి, భద్రతతో పాటు అవాం ఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షించాలని అగ్నిప్రమాదాలు జరగ కుండా ముందుస్తు చర్యలతో పాటు అగ్నిమాపక పరికరాలను అందు బాటులో ఉంచుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించి ఏవైనా సందే హాలుంటే రూరల్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించవచ్చని సూచించారు.

# భారీ వర్షాలు , వరదలు కారణంగా దెబ్బతిన్న రహదారులు నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చేయాలి



**ఖమ్మం,సూర్య బ్యూరో సెప్టెంబర్ 3:**
భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదా రులు, నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి అధికారులతో పాలేరు నియోజకవర్గంలో భారీ వర్షాలు, వరదల నష్టం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ రోడ్లు, కల్వర్టులు ఎక్కడెక్కడ దెబ్బతిన్నవి, పునరుద్ధరణ కు ఖర్చు తో సహా నివేదిక సమర్పించాలని, పనులు 5 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి చాలా చోట్ల దెబ్బతిన్నా యన్నారు. రాకాశితండా మినహా అన్నిచోట్ల విద్యుత్ పునరు ద్ధరణ చేసినట్లు, రాకాశితండా నేటి సాయంత్రం లోగా విద్యుత్ పునరుద్ధరణ పూర్తి చేస్తామన్నారు. సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫార్మర్స్, లైన్, విద్యుత్ స్తంభాలు, క్రొత్త కనెక్షన్లు వారంలోగా పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ దెబ్బతిని త్రాగునీటి సరఫరా లేని చోట, 10 రోజుల్లో చర్యలు చేపట్టి, త్రాగునీరు అందించాలన్నారు. నియోజకవర్గంలో 27 చోట్ల చెరువులు, కాల్వలు తెగడం జరిగినట్లు, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ఈ సీజన్ లో సాగు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి పంట నష్టం ను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, వాస్తవ నివేదిక సమర్పించాలన్నారు. దెబ్బతిన్న ఇండ్ల, ఆస్తుల సర్వే చేపట్టి వెంటనే పరిహారం అందజేతకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మొత్తం ప్రక్రియ త్వరితగతిన పూర్తి కి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ సమీక్ష లో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్స్‌లో వైద్య శిబిరం

**– హాస్టల్ బాలికలకు పలు ఆరోగ్య సూచనలు**
**– కేజీబీవీ, ఎస్సీ హాస్టల్ లను సందర్శించిన వైద్య సిబ్బంది**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
సీజనల్ వ్యాధులు ప్రబల కుండా హాస్టల్ లోని బాలి కల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని హాస్టల్ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు హాస్టల్ వార్డెన్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని లంకా సాగర్ పిహెచ్సి వైద్య అధి కారి డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. మంగళ వారం కేజీబీవీ ఉప్పల చిలక హాస్టల్ ను, మండల కేంద్రం లోని ఎస్సీ బాలికల హాస్టల్ ని సందర్శించారు. పరిస్థితిని గమనించి ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. బాలికల ఆరోగ్యం పై ఆరోగ్య విద్యా భోదన చేసారు. సీజనల్ వ్యాధులపై పిల్లలకు అవగాహనా కల్పించారు. హెల్త్ క్యాంపు నిర్వహించి మందులు పంపిణి చేసారు.హాస్టల్ పరిసరాలలోవర్షపు నీరు నిలువ లేకుండా చూడాలని, దోమలు పెరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా వార్డెన్లు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ నుండి దుర్గారావు, హెచ్ఇవో, పీహెచ్సి సిబ్బంది, బి.నాగేశ్వరావు, ఎమ్ ఎల్ హెచ్పి కవిత, ఏఎన్ఎం కల్పన, కృష్ణ కుమారి, బ్లీడింగ్ చెకర్ రాజేష్, ఆశ లు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలలోని బాధితులకు వైద్యం

**– వైద్య సహాయం అందించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్**



**సత్తుపల్లి/ వేంసూరు సూర్య మేజర్ న్యూస్...**
సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్, కాంగ్రెస్ నేత డాక్టర్ దయానంద్ లు వేంసూరు మండలం వేంసూరు మండలం కందుకూరు గ్రామ ంలో పునరావాస కేంద్రాల్లో ఉం టున్న ముంపు బాధితులను పరామర్శించి వారికి వైద్య సేవలు అందించారు. గ్రామంలో ఇటీవల భారీ వర్షాలకు ఇళ్లలో వరదనీరు చేరటం వలన కందుకూరు రైతు వేదికలో పునరావాసం ఉంటున్న కుటుంబాలను మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కలుసుకున్నారు. భారీ వర్షాల వలన కందుకూరు గ్రామంలో లోతట్టు ప్రాంతానికి చెందిన 8 కుటుంబాలకు చెందిన 24 మంది బాధితులు కందుకూరు రైతు వేదికలో నివాసం ఉంటున్నారు. వారిని కలుసుకొని పరిస్థితిని ఆరోగ్య వివరాలు అడిగి తెలుసు కున్నారు. బాధితులకు ధైర్యం చెప్పారు. వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూసించారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఎమ్మెల్యే స్వయంగా బాధితులకు వైద్య సేవలు అందించారు. తహసిల్దార్,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా గ్రానైట్ అసోసియేషన్

## -10 లక్షల రూపాయల చెక్కువిరాళం



**ఖమ్మం,సూర్య బ్యూరో సెప్టెంబర్ 03 :**
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో మున్నేరు వరద బాదితుల సహాయక చర్యల కోసం ఖమ్మం గ్రానైట్ అసోసి యేషన్ వారు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 10లక్షల చెక్కును విరాళ ంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు ,సాధు రమేష్ రెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పలపాటి వెంకటరమణ, ,నల్ల శ్రీనివాస్ రెడ్డి, దొడ్డ రాకేష్, ,నున్న నాగేశ్వరరావు, రియాజ్, వాసు, పువాళ్ల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-**
మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం, పంచ్రేగుపల్లి గ్రామాలలో మున్నేరు వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటించి పరిశీలించారు.న్యూ లక్ష్మీపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వరద నీరు వచ్చిన ఇండ్లను పరిశీలించి వారికి ధైర్యం చెప్పినారు. పంచ్రేగుపల్లి లో మున్నేరు కరకట్ట తెగి ఇండ్లలోకి నీరు వచ్చిన డబుల్ బెడ్ రూమ్ కాలనీని సందర్శించిన, వర్షాలకు దెబ్బతిని కూలిపోయిన వజీర్ పాషా రేకుల ఇంటిని పరిశీలించి బాధితులకు మనోధైర్యం చెప్పినారు.పంచ్రేగుపల్లి లో కరకట్ట తెగి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులకు నేనున్నానంటూ భరోసా ఇచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరద ముంపు బాధితులకు తక్షణ సాయం కింద నిత్యవసర సరుకులను అందజేయాలని తహసిల్దార్ కరుణాకర్ రెడ్డిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రాథమికంగా పంట నష్టం అంచనాలు తయారుచేసి నివేదిక పంపాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. అనంతరం స్థానిక అధికారులను అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.

# మున్నేరు వరద బాధితులకు ఆహార పొట్లాలు, నీళ్ల బాటిళ్లు పంపిణీ చేసిన పల్లా కిరణ్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న పంపింగ్ వెల్ రోడ్, రామన్న పేట, జలగం నగర్, ధంసలాపురం, అగ్రహారం కాలనీ పద్మావతి నగర్, మోతి నగర్, బొక్కల గడ్డ, వెంకటేశ్వర నగర్లి ప్రాంతాలలో నివసించే ప్రజలు వరదల్లో చిక్కుకొని పలు కష్టాలతో ఇబ్బంది పడుతున్న వారికి తమ వంతు సహాయంగా పల్లా కిరణ్ కుమార్ అద్వర్యంలో ఆహార పొట్లాలు, నీళ్ల బాటిళ్లు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేశారు. ధైర్యం కోల్పోయిన వారికి మనోధైర్యాన్ని నింపి ఆసరాగా ఉంటానన్నారు.

# మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో జరిగిన నష్టం వివరాలను అధికారులు పారదర్శకంగా చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్





**ఖమ్మం,సూర్య బ్యూరో సెప్టెంబర్ 03 :**
మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో జరిగిన నష్టం వివరాలను అధికారులు పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ తెలిపారు. మంగళవారం ఖమ్మం నగర కార్పోరేషన్ కార్యాలయంలో మున్నేరు వరదలో ప్రజలు కోల్పోయిన అస్థి నష్టం వివరాలను సేకరించడం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ ముజ్మమిల్ ఖాన్ మ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్యతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్నేరు వరద ప్రవాహం ఏ ఏ ప్రాంతాలలో ముంపు గురియైన వివరాలు, ఎంతమేరకు నష్టం వాట్లింది సర్వే చేయడం కోసం మొత్తం 14 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వరద ప్రాంతాల్లో నీరు ఎక్కడ వరకు వచ్చింది ఎంత శాతం నష్టం జరిగింది అనేది ఈ సర్వేలో అంచనా తెలుస్తుంది అన్నారు. అవకత వకలు లేకుండా స్పష్టంగా అధికారులు సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఇళ్లు, ఇళ్లు తిరుగుతూ పూర్తి స్థాయిలో వివరాలు సేకరించాలని చెప్పారు. ఏలాంటి ఒత్తిడి లకు తావుఇవ్వకుండా భాదితుల సమాచారం తీసుకొవాలని తెలిపారు. నిబద్ధత తో పని చేసి ఏ ఒక ఇళ్లు తప్పకుండా తిరుగుతూ నష్టం అంచనాలను పొందుపర్చాలని వివరించారు. సర్వే లో తప్పనిసరిగా నష్టం జరిగిన ఇంటి పోటోను గుర్తింపు గా అధికారులు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## -నష్టపోయిన రైతుల పంటకు ఎకరాకు నష్టపరిహారం 50 వేల ఇవ్వాలి

## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు...







**మధిర, సూర్య మేజర్ న్యూస్**
తుఫాన్ బీభత్సం వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మధిర సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళ వారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాయపట్నం, ఇల్లూరు, మడుపల్లి పరిసర ప్రాంతాలలో తుఫాను వల్ల నీట మునిగిన పంటలను వారు పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసిం హారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న భారీ అతి భారీ వర్షాల వల్ల మధిర పరిసర ప్రాంతాలలో అధిక వర్షపాతం నమోదయిం దన్నారు. జన జీవనానికి ఇబ్బంది కలగటమే కాకుండా పంటలక అపార నష్టం వాటిలిందని నష్టపోయిన పంటలకు ఎకరాకు ఆహార పంటలకు 25వేలు, వాణిజ్య 50వేల ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం అధ్యక్షులు పాపినేని రామనర్సయ్య మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు వెంటనే పంటలను పరిశీలించి పంట నష్టం అంచనా వేసి రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు తక్షణమే ఉన్న పంటలను కాపాడుకోవడం కోసం రైతులకి సూచ నలు సలహాలు సూచించి మందులు, ఎరువులు రైతులకి ఉచిత ంగా అందిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం పార్టీ కార్యదర్శి మండల ఫణీంద్ర కుమారి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలప్రోలు రాధాకృష్ణ, కార్మిక నాయకులు పొడగంటి మురళీ, పలేకంటి వెల్సాన్ రైతులు తళ్ళ వెంకటేశ్వర్లు, రాములు, అరుణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ క్లోరినేషన్ తనిఖీ, వాటర్ ట్యాంకుల పరిశీలన

## -ఆర్డబ్ల్యూఎస్ జేఈ జయలక్ష్మి





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
నూతనంగా బాధ్యతలు చేపట్టిన పెనుబల్లి మండలంలో గ్రామీణ ప్రాంత నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం (ఆర్ డబ్ల్యూఎస్ )జెఈ జయలక్ష్మి పెనుబల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి వాటర్ ట్యాంకులను పరిశీలించారు. టేకులపల్లి, కరాలపాడు, బ్రహ్మాలకుంట, తాళ్లపెంట, పెనుబల్లి, ఇతర గ్రామాల్లో వాటర్ ట్యాంకుల లోని వాటర్ క్లోరినేషన్ తనిఖీ చేశారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజన్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా గ్రామాల్లోని వాటర్ ట్యాంకుల్లోని వాటర్ క్లోరినేషన్ సరిగ్గా జరుగుతుందా లేదా అని పరిశీలించారు. ప్రతినెల 1, 11, 21 తేదీలలో వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. నీటి సరఫరా,వాటర్ ట్యాంకులు శుభ్రం చేసి విడుదల చేసే నీరు బయటికి వెళ్లే విధానాన్ని పరిశీలించారు. వాటర్ క్లోరినేషన్, ట్యాంక్ శుభ్రత, ట్యాంక్ పరిసరాల శుభ్రతపై సిబ్బందికి పలు సూచనలను సలహాలను తెలియజేశారు. సీజన్ వ్యాధులు విజృంభిస్తున్నడంతో నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి చారించామని శుభ్రమైన నీటిని గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించడమే లక్ష్యంగా వాటర్ ట్యాంకులను, సరఫరాను పరిశీలించడం జరుగుతుందని ఆర్డబ్ల్యూఎస్ జేఈ జయలక్ష్మి వివరించారు.

సూర్య www.suryaa.com
బుధవారం 04 సెప్టెంబర్ 2024

## వరద సహాయక చర్యల్లో నిర్లక్ష్యం

## విధుల నుంచి జవాన్ తొలగింపు

**సూర్యా ప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్ 3**

మున్నేరు ముంపు ప్రాంతంలో సహాయక చర్యల్లో అధికారులు నిమగ్నమై ఉండగా శానిటేషన్ కు సంబంధించిన కొన్ని పనులను 29వ డివిజన్ జవాన్( ఔట్సోర్సింగ్ ) కమటం శ్రీనివాస్ అలియాస్ బొట్టు శ్రీను కి అధికారులు చెప్పగా చెప్పిన పని చేయకుండా నిర్లక్ష్యం వహించినందుకు సర్వే చేయడానికి వచ్చిన అధికారులు కి సహకరించకుండా ఉన్నందున ఈ అత్యవసర సమయంలో తన విధులను సక్రమంగా నిర్వహించనందున పై అధికారుల వరద సహాయక చర్యలు కు అంతరాయం ఏర్పడుతున్నందున జవాన్ ని విధుల నుంచి తొలగించి నట్లు కమిషనర్ అభిషేక్ అగస్త్య ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రజలకు ధైర్యాన్ని, భరోసాని కల్పిద్దాం....

### ఎమ్మెల్యే రాగమయి

**-అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి.**
**-సమన్వయంతో విపత్తు ఎదుర్కొవాలి, -అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం**





**సత్తుపల్లి /పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలకు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సహాయక చర్యలు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నియోజకవర్గ ప్రజలకు భరోసాని,ధైర్యాన్ని కల్పించాలని అధికారులను సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఆదేశించారు. సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీ వర్షాలు, వరదలపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో కలిగిన నష్టం తీసుకోవలసిన చర్యల గురించి అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని చెరువులు, వాగులు కుంటలు వాటి నీటి మట్టం, గండి పడిన, అలుగు పడిన చెరువుల గురించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులను అడిగి తెలుసుకుని తీసుకోవలసిన చర్యలు తెలియజేసారు. అలాగే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులను పంట నష్టం గురించి అడిగి తెలుసుకుని పంట నష్టం వివరాలు అంచనా వేయాలని ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూడాలని ఆదేశించారు .అదేవిధంగా విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే ఎక్కడెక్కడ విద్యుత్ అంతరాయం జరిగిందని తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఒక్క అధికారి క్షేత్ర స్థాయిలో పనిచేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని , చేయవలసిన పనులు గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ,సత్తుపల్లి నియోజకవర్గ మండలాలకు చెందిన.. ఎంపీవో, తాసిల్దారులు, ఆర్ఐలు, అగ్రికల్చర్ ఎడి, ఏఒలు, విద్యుత్ శాఖ అధికారులు ఏడి, డిఇ, ఎఇ, ఆర్టీకల్చర్ ఏఇ లు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈఈ, డిఈ, ఏఈ అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**ఖమ్మం,సూర్య బ్యూరో సెప్టెంబర్ 3:**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. మంగళవారం కమీషనర్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి నగరంలోని మంచికంటినగర్ వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి వరద బాధితులను పరామర్శించారు. నష్టాన్ని చూసిన కమీషనర్ వారికి ఏమేం కావాలో అడిగి తెలుసుకున్నారు. మొబైల్ హెల్త్ బృందాలను ఏర్పాటుచేసినట్లు, ఇంటింటికి మొబైల్ బృందాలు తిరిగి, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాయని ఆయన అన్నారు. కమీషనర్ ఈ సందర్భంగా మొబైల్ బృందాల పనితీరును పరిశీలించారు. అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. వరదల కారణంగా వ్యాధుల బారిన పడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు నిరంతరం అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను కమీషనర్ ఆదేశించారు. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ పర్యటన సందర్భంగా నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, డిప్యూటీ డిఎం%డ%హెచ్ఓ డా. సైదులు, జిల్లా ప్రధాన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంబాబు, అధికారులు, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు

## -తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్

**ఖమ్మం,సూర్య బ్యూరో సెప్టెంబర్ 3:**





మున్నేరు వరద ముంపు ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్, వెంకటేశ్వర నగర్, బతుకమ్మ ఘాట్ రోడ్డు, ప్రకాష్ నగర్, మోతీ నగర్, వినాయక ఘాట్, కాలువకట్ట లలో చేపడుతున్న సహాయక చర్యలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి మంగళవారం తనిఖీలు చేశారు. కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ పరిస్థితులను పరిశీలిస్తూ బాధితులకు ధైర్యం కల్పించారు. అధైర్య పడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ ఇంటింటికి తిరిగి బాధితుల నష్టాన్ని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు, వరదలు సృష్టించిన కష్టాలను కన్నీళ్ల చూస్తున్నట్లు, వాటినుండి సాధ్యమైనంత ఉపశమనం కల్గించేందుకు దగ్గరికి వచ్చామని వరద ముంపు బాధితులకు భరోసా ఇచ్చారు. కాలనీలలోని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందిస్తున్నామన్నారు. వీధులలో పేరుకుపోయిన బురదను శానిటేషన్ సిబ్బందితో శుభ్రపరుస్తున్నట్లు తెలిపారు. ఇళ్లలలో తడిచిన బియ్యం, నిరుపయోగమైన వస్తువులను ట్రాక్టర్లతో ఎత్తివేసే పనులు జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముంపు ప్రాంత నిరాశ్రయులకు తక్షణమే నిత్యవసర సరుకులు, దుప్పట్ల పంపిణీకి ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. ఆస్తి నష్టం అంచనాలు తయారు చేసేందుకు అధికారుల బృందం ప్రత్యేకంగా తిరుగుతున్నారని, తక్షణ పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రకృతి నష్టంతో జరిగిన ప్రమాదం కాబట్టి ఆందోళన చెందవద్దని, సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని ప్రజలకు ధైర్యాన్ని కల్పించారు. కలెక్టర్ మున్నేరు ప్రవాహం ను పరిశీలించారు. పైన నుండి వచ్చే వరదను అంచనా వేయాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు వెన్నుదన్నుగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి / వేంసూర్ సూర్య మేజర్ న్యూస్....**





వేంసూరు మండలంలో పంట పొలాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పరిశీలించారు. వేంసూరు మండలం లో భారీ వర్షాల వలన దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మంగళవారం పరిశీలించారు.మండలంలో జయలక్ష్మి పురం, బీరపల్లి, రాయుడుపాలెం గ్రామాలలో వర్షాల వలన దెబ్బ తిన్న పంట పొలాలను, రోడ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. తక్షణమే పంట నష్ట వివరాలు అందించాలని రోడ్ల మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈఈ, డిఈ, ఇతర అధికారులు సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నిరజా ప్రభాకర్ చౌదరి ,వేంసూరు మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసుకోవాలి





## ముంపు ప్రాంతాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి

## వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం..

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) –** త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం అన్ని విధాల ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఎంపీడీవోలు,తహసిల్దారులతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బందికి విధుల కేటాయింపు వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఎన్నికలకు కేటాయించిన సిబ్బందికి తగిన విధంగా శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. భారీ వర్షాలు, వరదలకు జిల్లాలో దెబ్బతిన్న రోడ్ల విషయంలో స్థానికంగా పడిన గుంతలను పూడ్చాలని, అదేవిధంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని దీని విషయంలో పంచాయతీరాజ్ అధికారులు అంచనాలను రూపొందించాలన్నారు.భారీగా వరదలు వచ్చిన నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పంచాయతీ అధికారులు, సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి శానిటేషన్ పనులను ముమ్మరం చేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు చెత్తాచెదారం లేకుండా తొలగించాలని దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతూనే గ్రామాల్లో ప్రతిరోజు ఫాగింగ్ చేయాలన్నారు. అదేవిధంగా ముంపు ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ పనులను చేపట్టి బ్లీచింగ్ పౌడర్ ను చల్లించాలన్నారు. గ్రామాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలతో పాటు ప్రధాన రహదారులకు పక్కన ఇంకుడు గుంతలను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. మరో నాలుగైదు రోజులు వర్ష సూచన ఉన్నందున ముంపు ప్రాంతాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని చెప్పారు. అటు గోదావరి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో సంబంధిత ముంపు ప్రాంత మండలాల అధికారులు గర్భిణీ స్త్రీలు, వృద్ధులను తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వరద ఉధృతిని గమనిస్తూ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అక్కడ అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా పునరావస కేంద్రాల్లో విద్యుత్తు, మంచినీటి సౌకర్యం, ఆహార పదార్థాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వైద్యశాఖ అధికారులు, మెడికల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ సిబ్బందిని అందుబాటులో ఉంచుతూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని చెప్పారు. భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ఇళ్లకు, పూర్తిగా దంసమైన ఇళ్లకు, చనిపోయిన పశు వులకు,గేదెలకు ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారం నష్టపరిహాన్ని బాధితులకు అందజేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని మండల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్,డీఆర్డీఓ విద్యాచందన, సిపిఓ శ్రీనివాసరావు, విద్యుత్‌శాఖ ఎస్ఈ మహేందర్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ డాకుసింగ్, డిసిహెచ్ రవిబాబు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, డిపిఓ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి - సీఐ సురేష్




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని టేకులపల్లి మండల పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ సురేష్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తప్పని తీసుకోవాలని, నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని,మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలన్నారు. చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టి పరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయకూడదని చెప్పారు.

# సింగరేణిలో జిఎంల పోస్టులకు పైరవీలు షురూ

మొదటి పేజీ తరువాయి

సదరు రెండు జిఎం పోస్టుల కోసం ప్రస్తుతం జిఎం ఎడ్యుకేషన్ పోస్టులో కొనసాగుతున్న ఒకరు, వెల్ఫేర్ అండ్ ఆర్సి జిఎంగా కొనసాగుతున్న మరొకరు ఇప్పటికే హైద్రాబాద్‌లోని సింగరేణి భవన్‌లో తిష్ట వేసుకొని ఉన్నతాధికారులతో పాటు సిఎండి ఆశీస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. సందెట్లో సడేమియా... అంటూ జిఎం ఎడ్యుకేషన్, జిఎం వెల్ఫేర్ అండ్ ఆర్సి పోస్టుల్లో కొనసాగుతున్న ఇద్దరు మహిళ జిఎంలు కీలక బాధ్యతలు కలిగిన జిఎం పర్సనల్, ఐఆర్‌పిఎం, అండ్ సెక్యురిటి, జిఎం పర్సనల్ పోస్టులలో ఆ ఇరువురు మహిళలు కావడం వలన వారితో ఎక్కువసేపు సంప్రదింపులు నిర్వహించలేమని పేర్కొంటూ 2 నెలల క్రితం జాతీయ కార్మిక సంఘాల నాయకులు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందించారు. అలాగే సిఎండిని కలిసిన ప్రతిసారి ఇదే విషయాన్ని ప్రస్తావిస్తున్నట్లు తెలుస్తోంది. జిఎం పోస్టుల్లో ఉన్న మహిళ జిఎంలు సిఎండి ఆశీర్వాదం కోసం ఒకవైపు ఎదురుచూస్తునే మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల ఛాంబర్ల చుట్టూ కూడా ప్రదక్షిణలు చేస్తూ వారి ఆశీస్సులను పొందేందుకు ఆరాట పడుతున్నట్లు సమాచారం. అనారోగ్యంతో బాధపడుతున్ననంటూ ఆ పోస్టు నుండి తనను రిలీవ్ చేయాలంటూ యాజమాన్యం దృష్టికి జిఎం శ్యామ్యూల్ సుధాకర్ తీసుకువెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా యావత్ సింగరేణిలో 35 మంది జిఎం పోస్టుల్లో కొనసాగుతున్న అధికారులు కూడా హైద్రాబాద్‌లో మకాంవేసి కీలక బాధ్యతలు కలిగిన జిఎం పోస్టులు కావాలంటూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిఎం పోస్టులు రాజకీయ పైరవీలతో నియామకం జరిగితే భారీ ఎత్తున డబ్బులు చేతులు మారే అవకాశమున్నట్లు పలువురు వాఖ్యనిస్తున్నారు. అలాగే సింగరేణిలో రాజకీయ పెత్తనం కొనసాగుతున్న నేపథ్యంలో మంత్రుల ఆశీస్సుల కోసం వారి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఇదిలా ఉండగా గతంలో సింగరేణి డైరెక్టర్ల పోస్టుల భర్తి విషయంలో కూడా పైరవీకారులకే అవకాశాలు దక్కాయని, అదేవిదానాన్ని జిఎం పోస్టుల భర్తిలో కొనసాగితే పాలన గాడితప్పే ప్రమాదముందని కార్మికసంఘాల నాయకులు వ్యాఖ్యనిస్తున్నారు. యాజమాన్యంపై రాజకీయ నాయకుల ఒత్తిడి పెరుగుతుందని దీని వలన యాజమాన్యం మంత్రులు, సిఎంకు తలొగ్గి పనిచేస్తే సంస్థ నిర్ధేశించిన లక్ష్యాలను అదిగమించలేకపోవచ్చునన్న అబిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సిఎండి ఆదేశాలను సైతం తుంగలో తొక్కుతున్న డైరెక్టర్లు, జిఎంలు రాజకీయ పలుకుబడితో ఆ స్థానాల్లో కూర్చుంటే సిఎండి కాదు... కాద.... మరెవ్వరు చెప్పిన ఏ పని సక్రమంగా ముందుకు సాగదన్న అనుమానాలను కార్మికసంఘాలు వ్యక్తం చేస్తున్నాయి.

# వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పాయం





**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణంలోని వరద ముంపు ప్రాంతాల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో సుందరయ్య నగర్, చేపల మార్కెట్, కాలనీలో ప్రతి గల్లి గల్లి తిరిగారు. ప్రజలు ఆయనకు సమస్యలతో కూడిన వినతి పత్రాలు పలు అంశాల పైన ఫిర్యాదులు చేశారు. గత నాలుగైదు రోజులుగా వర్షాలు కురిసి రోడ్లు ఇల్లులు పూర్తిగా జలమయమై పోయి కరెంటు కూడా రాక ఇబ్బంది పడుతున్నామని, కనీసం అధికారులు స్పందించలేదని ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఇన్ని ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం ఎమ్మెల్యే మీరు వస్తున్నారని ఆర్భాటంగా రోడ్లపై బ్లీచింగ్ వాకింగ్ చేశారని, ఇన్ని రోజులు కన్నెత్తి కూడా చూడలేదని వారు తెలిపారు. పక్కనే ఉన్న మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ అధికారులను సున్నితంగా మందలించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కావద్దని ఆయన హెచ్చరించారు. వారి సమస్యలను మున్సిపల్ కమిషనర్ స్వయంగా రాసుకొని వారం రోజుల పరిష్కరించాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ , ఎంపీడీవో, రెవెన్యూ, విద్యుత్, ఆయా శాఖ ల అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ప్రతిపక్ష నాయకులపై దాడికి దిగటం హేయమైన చర్య

## మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేల లపై, చేసిన రాళ్ళ దాడి హేయమైన చర్యని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం పట్టణం లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ప్రధాన ప్రతిపక్ష నాయకులు పై జరిగిన రాళ్ల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటి చర్యలు నేనెప్పుడూ చూడలేదన్నారు. 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో పనిచేశానన్నారు. ఆనాడు విపత్తులు సంభవిస్తే అధికారం పక్షం తన వంతు సహాయ సహకారాలు చేస్తూ అటూ స్వచ్ఛంద సంస్థల నుంచి ప్రతిపక్షాల నుంచి సలహాలు సూచనలు తీసుకొని విపత్తులను ఎదుర్కొనే వారన్నారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ వాదులు లేరని కాంగ్రెస్ ముసుగు కప్పుకున్న రౌడీలు, కాంట్రాక్టర్లు, కార్పొరేట్లు, గుండాలు, చేరి కాంగ్రెస్ ప్రతిష్టను దిగజారుస్తున్నారన్నారు. ప్రజలు ఇప్పటికే వరదల వల్ల అన్నీ కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న సమయంలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి వరద బాధితులకు సహాయ సహకారాలు అందిస్తుంటే అది జీర్ణించుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న రౌడీలు, గుండాలు, ఇలా రాళ్లతో దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ ఏ విపత్తు జరిగిన అన్ని పార్టీలు బాధితులకు అండగా ఉండేవన్నారు. కానీ నేడు చైతన్యవంతమైన జిల్లా ఖమ్మం జిల్లాలో ఇలాంటి ఘటనక జరగటంతో బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో బాధితులు తమ సమస్యలు చెప్పుకోవాలని ముందుకెళ్తుంటే పోలీసులతో వారిపై లాటించార్జ్ చేయడమే కాక నేడు అదే బాధితులకు సాయం చేయడానికి వచ్చిన ప్రతిపక్ష నాయకులపై రాళ్ల దాడి చేయడం ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

# సర్టిఫికెట్ జారీకి చర్యలు



**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 3:** సర్టిఫికెట్ల జారీకి ఈ నెల 11న (బుధవారం) ప్రత్యేక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో సామాగ్రితో పాటు, సర్టిఫికెట్లు పోగొట్టుకున్న వారికి ఇట్టి శిబిరాన్ని ఏర్పాటుచేసి సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. విదేశాల్లో అడ్మిషన్లు తదితర అత్యవసర అవసరాల ఉన్నవారు తమ హాట్ లైన్ నెంబర్ తెలియజేస్తే, వారికి ప్రోవిజనల్ సర్టిఫికెట్లు అందజేయబడునని ఆయన అన్నారు. మిగతా వారు తమ సరిఫికెట్లకు ఈనెల 11న చేపట్టే ప్రత్యేక శిబిరానికి హాజరుకావాలని ఆయన తెలిపారు. భారీ వర్షాలు, వరదల వల్ల పాస్ పోర్ట్, విద్యార్హతలు తదితర సర్టిఫికెట్లు పోగొట్టుకున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భారీ వరదలు కారణంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి

-ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయిల నష్ట పరిహారాన్ని అందించాలి

- విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇన్చార్జి రామకృష్ణ మిరియాల



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఖమ్మం నగరంలో భారీ వరదల కారణంగా అనేక కుటుంబాలు కట్టుబట్టల తో రోడ్డున పడ్డ పరిస్థితి బాధితులకు సహాయం అందించడంలో ప్రభుత్వ యంత్రంగం పూర్తిగా విఫలమయ్యిందిన ఖమ్మం జనసేన అసెంబ్లీ ఇన్చార్జి మిరియాల రామకృష్ణ విమర్శించారు.మంగళ వారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బాధితులకు కనీసం మంచి నీరు,ఆహారం కూడా అందించలేని పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం వుందనీ,ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రజలకు అండగా నిలబడాలన్నారు. వరదల్లో సర్వం కోల్పోయిన ప్రతి కుటుంబానికి రెండు లక్ష రూపాయలు నష్ట పరిహారం అందించాలని,ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలనీ,చనిపోయిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు 25 లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబాలు కోలుకునే వరకు నిత్యావసర సరుకులను అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఉపాధ్యక్షులు బానోత్ దేవేందర్,తుడుం ఉత్తమ్ రాజు, రఘునాథపాలెం మండల అధ్యక్షులు సచ్చు శ్రవంత్ కన్నా, మధిర నాయకులు డేవిడ్, నగర కార్యదర్శి రచ్చ నాగరాజు, గంగాధర్, మాలిక్ పాల్గొన్నారు...

## పై ఇన్ఫోటెక్ సాఫ్ట్వేర్ కంపెనీకి 13 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): విద్యతో పాటు ఉన్నత విలువలు కలిగి ఉండాలని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో మంగళవారం నిర్వహించిన పై ఇన్ఫోటెక్ ప్రాంగణ నియామకాలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రస్తుత ఆర్థిక మాంద్యంలో కూడా ప్రాంగణ నియామకాలు చేపట్టడం, వాటిలో తమ విద్యార్థులు ప్రతిభను చాటటం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు వారు పనిచేసే ప్రాంతంలో విలువలతో కూడిన వ్యక్తిత్వం కలిగి ఉండాలని వారికి దిశనిర్ధేశ్యం చేసారు.ఐటి సర్వీసెస్ మరియు ఐటి ప్రోవైడర్ కంపెనీ అయిన పై ఇన్ఫోటెక్ సంస్థలో జూనియర్ సాఫ్ట్వేర్ డెవలప్పర్ ఉద్యోగానికి కళాశాలలో జరిగిన ప్రాంగణ నియామకాలలో 185 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు పాల్గొనగా 72 మంది మౌకిక పరీక్షకు అర్హత సాధించారు. వీరిలో చివరి దశలో 13 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. పై ఇన్ఫోటెక్ సంస్థకు అర్హత సాధించిన విద్యార్థులకు 3 నెలలు శిక్షణను ఇప్పిస్తారని ఈ సమయంలో వారికి నెలకు 25,000/- రూపాయలు స్టైఫండ్ అందుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. శిక్షణ అనంతరం వార్షిక ఆధాయంగా 8 లక్షల నుండి 9 లక్షల వరకు అందుతుందని వారు తెలియచేసారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో పై ఇన్ఫోటెక్ హెచ్. ఆర్. డైరెక్టర్ విజయ్ జైస్వాల్, హెచ్.ఆర్. మేనేజర్ పియూష్ తివారి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడకండి..అండగా నిలుస్తా

-ముందస్తు చర్యల వల్ల మూడు వేల మందిని రక్షించాం

-వరద ప్రాంతాలల్లో ఆహారం, త్రాగునీరుకు ఏలోటు రావద్దు,-వరద బాధితులకు మంత్రుల భరోసా

-రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- భారీ వర్షాలు వరదల్లో సర్వం కోల్పోయి పీకల్లోకి కష్టాల్లో ఉన్న బాధితులకు అండగా నిలిచేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించారు వరద మిగిల్చిన విషాదం చూసి తాను చలించాలన్న మంత్రి... ప్రకృతి విలయంలో నష్టపోయిన కుటుంబాలన్నిటిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదేనని భరోసా ఇచ్చారు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా, బంధంపల్లి,బీరోలు ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలిచి గ్రామస్తులతో మాట్లాడి ఓదార్చారు. "తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోగా" ఆ ధైర్య పడొద్దు అండగా ఉంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు వరద నష్టంపై అంచనా వేసి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన వారికి ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు, ప్రత్యామ్నయం పునరావాస కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు గ్రామంలో వరదకు అనేకమందికి చెందిన కోళ్లు గొర్లు, మేకలు తో పాటు కొంతమంది ఇండ్లు కొట్టుకుపోయి అనేక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని వారిని అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమంలో భాగంగా .స్థానిక వైద్యాధికారి అధికారులు అందుబాటులో ఉంటూ అనారోగ్య భారీ పడకుండా వైద్య సిబ్బందితో పరీక్షలు నిర్వహించి మందులను అందించాలని తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో అసలైన సవాలు ఇప్పుడు ఎదురవుతుందని మానవీయ కోణంలో సహాయ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా వృద్దులు, గర్భిణీలు, పసిపిల్లలు, దివ్యాంగుల విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరికొన్ని రోజులు ఇదేవిధంగా అప్రమత్తంగా ఉండా లని, నష్ట పోయిన వారందరిని ఆదుకొంటూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉంటు ప్రతీ ఒక్కరూ మళ్లీ సాధారణ జీవితం గడిపేలా చరవేగంగా చర్యలు తీసుకోవాలని సూచి ంచారు. వర్షాలు తగ్గడంతో వరదలు తగ్గుముఖం పట్టి బురదమయమైన ప్రాంతా లల్లో అంటువ్యాదులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ నాయక్ జె డి ఏ విజయలక్ష్మి తాహసిల్దార్ పివి రామకృష్ణ ఎంపీడీవో షేక్ శిలార్ సాహెబ్ ఏవో సీతారాం రెడ్డి పంచాయతీ కార్యదర్శి అనుష విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రవికుమార్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ నాయక్ అజ్మీర బాలాజీ నాయక్ మాజీ సర్పంచి రవి పొట్ల కిరణ్ బి సిమ్లా నాయక్ బి కోటి వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల పోట్ల సూర్యచంద్రం వేల్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు

## మున్నేరు వరద ముంపు బాధితులను తక్షణమే ఆదుకోవాలి

-డాక్టర్ జీ.వి. సహకారంతో బాధితులకు ఆహారం, దుప్పట్ల పంపిణీ

-బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి





ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): మున్నేరు వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలని బిజె పి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రా ష్ట్రాల సహ ఇంచార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.అకాల వర్షాల వలన ముంపుకు గురైన ఖమ్మం నగరంలోని 30వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్ లో గల పెద్దమ్మతల్లి దేవాలయం లైన్ లో బాధితులను పరామర్శించి భోజనాలు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రక్షా హాస్పిటల్ అధినేత డాక్టర్ జి వి సహకారంతో ఈరోజు ఈ డివిజన్లో భోజనాలు దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ముంపుకు గురైన బాధితుల నష్టం ఎవరూ పూడ్చలేనిదని, ప్రతి ఇంటిలో వరదకు వారి సామాన్లు మొత్తం కొట్టుక ుపోయాయని, ఇల్లు మొత్తం కూడాను బురదమయంగా మారిందని,వీరి పరిస్థితి వర్ణాతీతంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో అంటువ్యాధులు ప్రబలకుండా వెంటనే బ్లీచింగ్ చల్లించాలని, ముంపు ప్రాంతాలు మొత్తం కూడా శానిటైజేషన్ చేయించాలని, ప్రతి చోటా వైద్య కేంద్రాలు ఏర్పాటు చేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు, ప్రాణ నష్టం జరగకుండా ఖమ్మం జిల్లా కలెక్టర్, ఖమ్మం పోలీస్ కమిషనర్ చేసిన కృషి అద్భుతమని అన్నారు, అదేవిధంగా ప్రభుత్వం వెంటనే నష్టం జరిగినటువంటి ప్రాంతాలలో సర్వే నిర్వహించి నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు, ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ కూడా సేవా దృక్పథంతో ముందుకు కొనసాగాలని కోరారు, భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, త్రీ టౌన్ ప్రధాన కార్యదర్శి అంకతి పాపారావు, త్రీ టౌన్ ఉపాధ్యక్షులు దార్ల శంకర్ గౌడ్, త్రీ టౌన్ అధ్యక్షులు కొనతం లక్ష్మీనారాయణ గుప్తా, అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల కాలం.. జర పైలం.... వైద్యులారా వందనం

**-వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలు,-పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు**

**-మలేరియా, టైఫాయిడ్, డయేరియా, డెంగీ తదితర రోగాలు ప్రబలే అవకాశం**

**-రాకాసి తండా, జల్లేపల్లి గ్రామాలలో హెల్త్ క్యాంపులు**

**-అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది**







**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** వర్షాకాలం వచ్చేసింది. ఇటీవల దంచికొడుతున్న వానలకు మలేరియా, టైఫాయిడ్, డయేరియా, డెంగీ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమా దం ఉంది. ఈ నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ ప్రజలను అప్రమత్తం చేస్తున్నది. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నది.వానకాలమంటేనే వ్యాధుల సీజన్. ఇటీవల కురిసిన భారీ వర్షానికి వాతావరణం మొత్తం మారిపోయింది. చల్లగా ఉంటున్నది. గుంతల్లో నీరు నిలిచిన ప్రదేశాలతో పాటు మురుగు కాల్వల్లోనూ దోమలు, ఈగల వ్యాప్తి ఎక్కువవుతుంది. ముఖ్యంగా కలుషిత నీరు తాగడం వల్ల రోగాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా రోడ్ల మీద ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది.

**అవగాహన కల్పిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది**

రోగాలపై అవగాహన కల్పిస్తున్నారు. వైద్యాధికారులు సమీక్షలు నిర్వహిస్తున్నారు. వైద్య సిబ్బంది వైద్యశాలల్లో అందుబాటులో ఉంటున్నారు. పునరావాస కేంద్రంతో పాటు రాకాసి తండాలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య పరీక్షలు చేస్తున్నారు. అవసరమున్న రోగులకు మందులు అందిస్తున్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. ర్యాలీలు తీస్తున్నారు.

**జాగ్రత్తలు తీసుకుంటే చాలు**

వానలు పడుతున్నాయి. ప్రజలు తగు జాగ్ర త్తలు తీసుకుంటే చాలు. వ్యాధులు రాకుండా ఉంటాయి. పగలు కుట్టే ఎడిస్ దోమ వల్ల డెంగీ వస్తుంది. కలుషితమైన నీటితోనూ జ్వరం ప్రబలుతుంది. ఒక రోజుకు మించి జ్వరం ఉంటే వెంటనే దవాఖానకు రావాలి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి. సొంత వైద్యం వద్దు. వైద్యం అందించేందుకు మేం సిద్ధంగా ఉన్నం.

**దోమల్లేకుండా చేస్తున్నం**

కాలనీల్లో తిరుగుతున్నం. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నం. ఇబ్బందుల్లేకుండా చూస్తున్నం. వరద బాగా వచ్చిన ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా చేస్తున్నం. వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నం. ఫాగింగ్‌తో దోమల్లేకుండా చేస్తున్నం.ఈ కార్యక్రమంలో డాక్టర్ అలివేలు,పి హెచ్ ఎన్, నిర్మల జ్యోతి,ఎం ఎల్ హెచ్ పి, నాగవేణి, ఏఎన్ఎం. సీత, సుగుణ, అనిత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం బాల్యంకు రక్షణగా నిలుస్తుంది

**-ఐసీడీఓ ప్రాజెక్ట్ సీడీపీవో బీ.సరస్వతి**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మండల పరిధి లోని రాజేశ్వరపురం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసో త్సవాలు కార్య క్రమం ను అంగ న్వాడీ టీచర్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన తిరుమల పాలెం ప్రాజెక్టు సిడిపిఓ బి సరస్వతి ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే పౌష్టికాహారం బాల్యముకు రక్షణగా నిలుస్తుందని తెలిపారు.పిల్లల ఎదుగుదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రతీ ఏటా నిర్వహించే మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. పోషక లోపం వలన కలిగే అనర్ధాలను గర్భిణీలు,బాలింతలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకు ంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ కె. లక్ష్మికుమారి,పి.నాగమణి, అంగన్వాడీ టీచర్స్ బీ. కల్పన, విజయలక్ష్మి,ఉమారాణి,ఏఎన్యం విజయనిర్మల,ఆశా కార్యకర్తలు ఉష,తిరుపతమ్మ పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు చేసిన అన్నం ఫౌండేషన్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం జి ఆర్ పి పోలీస్ పరిధిలోని వాణి ఐటిఐ ఎదురుగా డౌన్లైన్లో రైలు పట్టాల వద్ద గుర్తుతెలియని 45 సంవత్సరాల మగ వ్యక్తి రాత్రిపూట మృతి చెంది ముఖం గుర్తుపట్టలేనంత చిద్రమై ఉండగా రైల్వే పోలీస్ వారి ఆధ్వర్యంలో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీ కి తరలించి భద్రపరిచినారు ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం ఖమ్మం జిఆర్పి ఎస్సై శ్రీపారుపల్లి భాస్కర రావు సమాచారం మేరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని మృతదేహాన్ని పోలీసులు వైద్య సిబ్బంది సమక్షంలో స్వాధీనం చేసుకొని పూలు పూలదండలతో గౌరవించి బల్లేపల్లి వైకుంఠ ధామానికి తరలించి దహన సంస్కారం చేసినట్లు అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాస రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆపత్కాలాన పట్టెడన్నం

**- వరద బాధితుల పట్ల మనసున్న మారాజుల ఔదార్యం.ఏపూరి ఉపేందర్**

**- ప్రత్యేకంగా వంటల తయారీ.. ఉదయం టిఫిన్, 2పూటలా భోజనం**







**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** వరద బాధితుల పునరావాస కేంద్రంలోని బాధితులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.తిరుమల పాలెం మండల పరిధిలోనికి కేశవాపురం గ్రామానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి.ఏపూరి ఉపేందర్ ఇటీవల కురిసిన వర్షానికి రాకాసి తండా ప్రజలు సర్వం కోల్పోయి జల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలలో పునరావాస కేంద్రంలో ఉంటున్న 300 మంది కి కాలే కడుపులతో పట్టెడన్నం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు మేమున్నామంటూ భరోసాఇస్తు వారికి అల్పాహారంతో పాటు రెండు పూటలా కడుపునిండా కమ్మని భోజనం పెట్టి ఆకలి తీరుస్తున్నారు.పునరావాస కేంద్రంలో ఉంటున్న వారికే కాదు.. వారి బంధువులకు..కూడా కడుపునిండా భోజనం పెట్టి మానవత్వం చాటుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కూడా మండల పరిధిలో ఉన్న చాలా కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు కూరగాయలు మందులు పంపిణీ చేశామన్నారు.కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పివి రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ అజ్మీర తండా పంచాయతీ కార్యదర్శి అనూష జోగులపాడు పంచాయతీ కార్యదర్శి ప్రియాంక ఏట్యూరి వంశీ ఏట్యూరి వెంకటేశ్వర్లు చామకూరి శరత్ బెజ్జనబోయిన ఉపేందర్ జక్కుల వీరన్న వీరెల్లి నవీన్ ఈదుల శ్రీను ఈదుల సుధీర్ ఈదుల సాలయ్య కోతల మల్సూర్ గంగుల వెంకటేశ్వర్లు దొడ్డకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక వేధింపులు.. వ్యక్తిపై పోక్సో కేసు నమోదు




**మధిర,సూర్య మేయర్ న్యూస్** మైనర్ బాలికను వేధించిన వ్యక్తిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు మధిర టౌన్ ఎస్ఐ సంధ్య తెలిపారు. వివరాల్లోకెళ్తే ఖమ్మం జిల్లా వైరా మండలం వైరాకు చెందిన మడక నాగు తండ్రి శ్రీనివాస రావు (29)కారు డ్రైవర్ కులం నాయుడు అను అతను ఓ మైనర్ బాలికను వేధిస్తున్నాడని బాధితురాలు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మంగళవారం అతనిపై సెక్షన్ 75 , 78 బి.ఎన్.ఎస్, 12 ఆఫ్ పోక్సో చట్టం కింద మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు టౌన్ ఎస్ఐ తెలిపారు.

# మండల ప్రజల సమస్యలను వివరిస్తున్న.. సీపీఎం నేత భూక్యా వీరభద్రం

**-మృతులకు నివాళ్లు అర్పిస్తున్న వామపక్ష నేతలు.., -ప్రజల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి వామపక్షాల వినతి..**

**-తుఫాను బాధితులను ఆదుకోవాలి ... సీపీఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్3) మండలంలో ప్రజాసమస్యలపై సీఐ (ఎం)సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించాయి. కారేపల్లి మండలం గంగారం తండా వచ్చిన సీఎంను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బానోత్ వీరభద్రం ఆధ్వర్యంలో వామపక్షాల ప్రతినిధి బృందం కలిసి మండల సమస్యలను వివరించి వినతి అందజేశారు. సీతారామప్రాజెక్టు ద్వారా సింగరేణి మండలానికి నిరందేలా చేయాలని, మండల పరిధిలో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్, డోలమైట్ మైన్స్ ద్వారా వస్తున్న డీఎంఎఫ్ నిధులు దారిమళ్లుతున్నాయని వాటిని ప్రభావితప్రాంతాలకు కేటాయించి అబివృద్ధి చేయాలని కోరారు. కారేపల్లి వంటి పెద్దమండలంలో సరైన వైద్య సౌకర్యాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని కారేపల్లి పీహెచ్‌సీని 50 పడకల సీహెచ్‌సీగా అఫ్‌గ్రేడ్ చేయాలని కోరారు. ఆకాల వర్షంతో చాలా పంటలు నష్టపోయాయని అధికారులతో పంట నష్టాన్ని అంచనావేసి వారికి పరిహారం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. రుణమాఫికి అంక్షలు పెట్టడం వలన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, అంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. వరదలతో ప్రాణాలు పోయిన నూనావత్ మోతీలాల్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం, ఇల్లు ఇవ్వాలని కోరారు. కారేపల్లిలో ప్రభుత్వ డిగ్రీకళాశాల అవశ్యకత ఉందని దానిని వెంటవే మంజూరు చేయాలన్నారు. కమలాపురం, గేటుకారేపల్లి రెవిన్యూగ్రామాల్లో ప్రభుత్వ భూముల అక్రమణలు తొలగించి పేదలకు పంచాలని కోరారు. పోడు సాగుచేస్తున్న గిరిజన, గిరిజనేతరులకు హక్కులు కల్పించి అధికారుల వేధింపుల నుండి కాపాడాలని కోరారు. అంతకు ముందు యువ శాస్త్రవేత డాక్టర అశ్విని, మోతీలాల్ ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సీఎంకు వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, బానోత్ బన్సీలాల్, ఎన్డీ జిల్లా నాయకులు వై.ప్రకాష్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ తదితరులు ఉన్నారు.

# రాజకీయ విమర్శలు మానుకొని వరద బాధితులను ఆదుకోవడంపై దృష్టి పెట్టండి

**- భాదితులకు తక్షణ సాయం కింద రూ 50 వేలు అందించాలి**

**- విలేకరుల సమావేశంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి**

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**



విపత్తులు వచ్చినప్పుడు వరద బాధితులకు అండగా ఉండాల్సిన సమయంలో రాజకీయ విమర్శలు చేయడం సరైనది కాదని పాలేరు మాజీ శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని సాయి గణేష్ నగర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం మున్నేరుకు వరద పోటెత్తడంతో మండల లోని కరుణగిరి, జలగం నగర్ నాయుడుపేట, కస్నాతండా, వాల్యా తండా, తీర్థాల,రాజీవ్ గృహకల్ప, టీచర్ కాలనీ కేబీర్ నగర్ తదితర ప్రాంతాలలో ఇండ్లు జలమయం అయ్యాయని వారిని ఇంత వరకు ఆదుకున్నవారే నుకరువయ్యారని అన్నారు.ఇండ్లలోకి వరద నీరు చేరి కట్టు బట్టలతో బయటకు వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రంగా ముంచెత్తిన వరడతో నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం కింద రూ 50 వేలు ఆర్థిక సహయం, నిత్యవసర సరుకులు అంద చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ మండలాద్యక్షుడు బెల్లం వేణు, మాజీ జడ్పీటిసి యండపల్లి వరప్రసాద్, మాజీ సూడా డైరక్టర్ సంజీవ్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఏనాటికైనా కాంగ్రెస్ పార్టీ నే అండగా : బైరు హరినాథ్ బాబు



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రూరల్ మండలం చిన్న వెంకటగిరి పరిధి లోని కోట నారాయణ పురం మున్నేరు వరద ముప్పు బాధితులకు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి వెంకటగిరి గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి వెంకటనారాయణ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కొంపెల్లి మహేష్ మాజీ ఎంపిటిసి సభ్యులు చిన్నబోయిన వెంకట్ నారాయణ, సంఘాని వెంకటేశ్వర్లు బైరు ఉపేందర్ కలకోట రవి మేనాల వెంకటేశ్వర్లు పేరేపైన శ్రీనివాస్ చిన్న యాసిన్ జబ్బర్ మౌలాలి వీరమ్మ వెంగళరావు రాధాకృష్ణ, శ్రీను ప్రవీణు బైరి కుటుంబరావు గోపాలకృష్ణ నవీన్ తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మం నగరంలో పారిశుద్ధ్యం పనులు,అంటు వ్యాధులు ప్రభలుకుండా చర్యలు







**సూర్య ప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్ 3**

ఇటీవల వరదలకు గురైన ఖమ్మంలోని పలు డివిజన్లలో ,బొక్కలగడ్డ,మోతి నగర్ తదితర వరద ముప్పు కి గురైన ప్రాంతాల్లో మంగళవారం పర్యటించి ప్రజల సమస్య తెలుసుకొని అధికారులతో పారి శుధ్య పనులు, అంటువ్యాధులు ప్రబలకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలియజేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్న నాయకులు సాధు రమేష్ రెడ్డి ,కమర్థపు మురళి మురళి ,నాగాండ్ల దీపక్ చౌదరి,తుపాకుల ఏలగొండ స్వామి, స్థానిక నాయకులు బొమ్మ ఉదయ్,శివ,మంగ తదితరులు.

**-వరద బాధితులకు మూడులక్షల రూపాయలు సమయం.**

ఖమ్మం వరద బాధితుల సహాయార్థం మూడు లక్షల రూపాయల నగదు చెక్కును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి అందజేసిన 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ-వెంకటరమణ దంపతులు..

## మున్నేరు వరద బాధితులను బాసటగా నిలిచిన కే.వి.వి.వి ట్రస్ట్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** మున్నేరు వరద బాధితులకు కేవీవి విఆర్ ట్రస్ట్ బాసటగా నిలిచింది. మున్నేరు వరద ముంపు ప్రాంతం జలగం నగర్ నాయుడుపేట ఖమ్మం నగరంలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురైన సర్వం కోల్పోయిన కుటుంబాలకు బియ్యం నిత్యవసర సరుకులు వెయ్యి రూపాయల నగదు వారి కుటుంబాలకు ఆర్థిక సాయం కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మ, వేద సంహిత , మెమో రియల్ ట్రస్ట్ చైర్మన్ కొరిపల్లి శ్రీనివాస్ ఆశా దంపతులు అందిం చారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ,భారీ వర్షాల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలకు చేయూత నిచ్చేదిశగా మా కే.వి.వి.వి ఆర్ ట్రస్టు ఎల్లపుడూ ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తమ ధర్మంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో నకిరికంటి వెంకట్ వెంకమ్మ సుభద్ర అన్నపూర్ణ ఎల్ అంజయ్య రామకృష్ణ కమలాకర్ వీరభద్రం అరుణ చరితలు పాల్గొన్నారు.

## వరద సహాయక చర్యలో కామేపల్లి మండల ఉద్యోగులు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం నగరంలో వరద సహాయక చర్యల్లో భాగం గా కామేపల్లి మండల ఉద్యోగులు కాలనీలలో పారిశుద్ధ్యం మంచినీటి సౌకర్యం కల్పిస్తూ వారికి భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండలం ఎంపీడీవో జి రవీందర్ గారు మండల పంచాయతీ అధికారి పి ప్రభాకర్ రెడ్డి గారు ఏపిఎం కే సురేంద్రబాబు మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## ముంపుకు గురైన వారికి నిత్యవసర సరుకులు పంపిణీ

### -ఎమ్మెల్యేరాందాస్ నాయక్




**వైరా.సూర్యమేజర్ న్యూస్‌:**

తెలంగాణ రాష్ట్రంలో వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు ముంపున గురైనాయి దాంట్లో భాగంగానే వైరా నియోజకవర్గంలో మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులు నీట మునిగి ముంపుకు గురైనాయి కావున వారిని తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఎప్పుడు అందుబాటులో ఉండటం జరిగింది. అదే విధంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు వారికి నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది తక్షణమే వారికి సహాయ సహకారాలు అందించి కోవడం జరిగింది. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదనూరు సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, పాలేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, కొప్పురావూరి శబరినాథ్, కౌన్సిలర్ డాక్టర్ దరెల్లి కోటయ్య, శీలం చంద్రశేఖర్ రెడ్డి, దర్జీ చెన్నారావు, వెంపటి రంగారావు, షేక్ అఫ్జల్, వైరా అసోసియేషన్ డాక్టర్స్, లైన్స్ క్లబ్ ఆర్గనైజేషన్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# వరద సహాయక చర్యలు వేగవంతం చేయాలి

## -మంత్రి పొంగులేటి







**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 3:**

వరద సహాయక చర్యల్లో వేగం పెంచి, బాధితులకు తోడ్పాటు నివ్వాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి మంగళవారం ఖమ్మం రూరల్ మండలం వాల్యా తాండ, కస్న తాండ, తనకంపాడు గ్రామాల్లో పర్యటించి వరద బాధితులను అధైర్య పడొద్దని, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. మంత్రి ఇంటింటికి తిరిగి వరద నష్టాన్ని పరిశీలించారు. ఇండ్లు, వస్తువులు, షాపులు, పంట పొలాలు నష్టపోయిన ప్రతి ఒక్క బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఆకేరు వాగు ను పరిశీలించి, దెబ్బతిన్న బ్రిడ్జి పునరుద్ధరణకు వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కస్నతండాలో ఫర్టిలైజర్ షాపు సరుకుతో సహ వరదలో కొట్టుకు పోవడం జరిగిందని తెలుపగా, మంత్రి పరిశీలించారు. బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటా మన్నారు. రెవెన్యూ అధికారులు ఇంటింటికి వెళ్ళి, క్షేత్ర స్థాయిలో నష్ట అంచనాలు చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనాలు చేపట్టాలన్నారు. త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్, తెగిన విద్యుత్ వైర్ల మరమ్మత్తులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలన్నారు. దెబ్బతిన్న రహదారుల, కల్వర్టుల మరమ్మతులు చేపట్టి, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాల న్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ, ప్రజలకు ఆరోగ్య విషయాల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. బాధితులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షిస్తున్న ఖమ్మం ఎంపీ

## -ఉదయం నుంచి రాత్రి దాకా నగరం, ఖమ్మం రూరల్ మండలాల్లో విస్తృత పర్యటన

## -కలెక్టర్, సీపీ, అగ్నిమాపక శాఖ డీజీలతో మాట్లాడి పలు సూచనలు

## -ఎంపీ చొరవతో ఫైరింజన్ల ద్వారా అనేక ప్రాంతాల్లో బురద తొలగింపు చర్యలు షురూ





**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రూరల్ మండలంలోని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వరద ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యలను ముమ్మరం చేయిస్తున్నారు. మంగళవారం రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి ఉదయం నగరంలోని కవిరాజ్ నగర్ లో ఇంటింటికీ తిరిగి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. వీధుల్లో, ఇళ్ల ఆవరణలో బురద పేరుకుపోయి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలపగా.. వెంటనే అగ్నిమాపక శాఖ డీజీ వై. నాగిరెడ్డి తో ఫోన్లో మాట్లాడి ఫైరింజన్ల ద్వారా.. బురద తొలగింపు పనులు చేయించాలని సూచించారు. దీంతో వెనువెంటనే ఫైరింజన్లు అక్కడికి చేరుకోగా .. సిబ్బంది పనులు మొదలెట్టారు. జలగ%శీ%నగర్, తదితర ప్రాంతాల్లో కూడా ఈ మేరకు బురద తొలగింపు కొనసాగుతోంది. ఆ తర్వాత కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో స్వయంగా మాట్లాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకు%శీ%డా సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైతే వరద ప్రభావం లేని ప్రాంతాల నుంచి పారిశుద్ధ్య సిబ్బంది, చెత్త తరలింపు వాహనాలు, వాటర్ ట్యా%శీ%కులు రప్పించాలని ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలంలోకస్నా తండా, వాల్యా తండా, తీర్థాల లలో పర్యటించారు. బురదలోనే ఇంటింటికీ తిరిగి.. పరిస్థితి తెలుసుకున్నారు. వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసారు. అండగా ఉంటామని అభయం ఇచ్చారు. వరద ఉధృతికి కొట్టుకుపోయిన ములకలపల్లి వంతెన, దెబ్బతిన్న పంటలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. విపక్షాల వ్యాఖ్యలు సరికాదుఒక్కసారిగా వరద పెరిగి మున్నేరు, ఆకేరు, పాలేరు పొంగిపొర్లగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరీవాహక ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టిందని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. జిల్లా మంత్రులు, తాను, అధికార యంత్రాంగం అంతా.. నిరంతరం వరద బాధితుల కోసం శ్రమించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కూడా వచ్చి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో కేవలం రాజకీయ లబ్ది కోసమే విపక్షాల వారు.. తప్పుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య మాజీ సర్పంచ్ బొడ బోడ వెంకన్నక్కోప్పుల చంద్రశేఖర్, యువజన నేత ఉత్తేజ్ నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా...

## - దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నీటి సరఫరా

## - రామన్నపేట, దానవాయిగూడెంలో అన్నదానం



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

మున్నేరు మిగిల్చిన కన్నీటితో అవస్థలు పడుతున్న ముంపు వాసులకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అండగా నిలుస్తున్నారు. దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జలగం నగర్ లో ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు. దీనిని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ దగ్గరుండి పర్యవేక్షణ చేస్తూ... ప్రజలకు నీటిని అందేలా చొరవ చూపారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ పరిస్థితిని ఉద్దేశించి మాట్లాడారు... వరదలతో ఇండ్లలోకి పెద్ద ఎత్తున బురద చేరిందని, నీరు లేకపోవడంతో తొలగించుకోవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.అధికారులు నీటి కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి సమస్య లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ లేక చిమ్మ చీకట్లో భయానక పరిస్థితిలో ప్రజలు ఉంటున్నారని, విద్యుత్ శాఖ వారు సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. అలాగే ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ పాషా, అతని మేనల్లుడు డాక్టర్ నియాజ్ ఆధ్వర్యంలో దానవాయిగూడెం, రామన్నపేటలోని వరద బాధితులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు మొహమ్మద్ మహబూబ్ పాషా, బూర మనోజ్, షేక్ జాఫర్, బిక్కన్ ,సిపిఐ నాయకులు దొంతగాని రాజా గౌడ్ ,కాసాని రమేష్ ,మండవ చంద్ర గౌడ్ ,అన్వేష్ ,బోడపట్ల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## -అధ్యక్షుడిగా కే ప్రసంగి,కార్యదర్శిగా కే జాన్ ఏకగ్రీవ ఎన్నిక






**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని పైనం పల్లి గ్రామంలో కల్వరి ప్రార్థన మందిరం లో పాస్టర్ వడ్లమూడి డేవిడ్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీని పాలేరు నియోజ కవర్గం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు పాస్టర్ బీవీ రత్నం సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షుడిగా కే ప్రసంగి, సెక్రటరీగా కే జాన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నిక చేసిన ప్రతి సేవకుడికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.ప్రభువు బట్టి మీ నమ్మకాన్ని వమ్ము చేయక ప్రభువు నామాన్ని బట్టి పనిచేస్తామని వెల్లడించారు.మండల కమిటీ ని పాస్టర్స్ అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల్లో దేవుని పరిచర్య చేస్తున్న పాస్టర్స్ పాల్గొని విజయవంతం చేశారు.

# సహాయం చేయడానికి వస్తే.. దాడులు చేస్తారా..?

**-అండగా ఉండాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసింది**
**-మాజీ మంత్రుల వాహనాలపై దాడి కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం**
**-టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**
**-ఖమ్మంలో కాంగ్రెస్ గుండాల దాడి పై తీవ్ర ఆగ్రహం**





**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-**
కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన ప్రతిసారి దాడులు చేయించి రేవంత్ ఆ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాడని, సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి మొదలుకొని.. నేడు ఖమ్మంలో జరిగిన దాడి వరకు.. ప్రతి దాడి వెనుక రేవంత్ ప్రభుత్వ వైఫల్యం ఉందని, చిల్లర పనులు మానుకోకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి విమర్శించారు. మున్నేరు వరద కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులను పరామర్శించి వారికి బాసటగా నిలిచి వారి కన్నీరు తుడిచేందుకు వచ్చిన మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్, సబిత ఇంద్రారెడ్డి, జగదీశ్ రెడ్డి వాహనాలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వరద బాధితుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని సహాయము అందని ప్రజలకు ధైర్యం చెప్పడానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గుండాలు దాడిచేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రజలకు సాయం చేయడం చేతగాక, సాయం చేస్తున్న వాళ్లను చూసి ఓర్వలేకే ఈ దాడికి తెగబడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిర్లక్ష్యం చేస్తే వారికి అండగా ఉండటం తప్పా? అని ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయటం చేతకాదు కాని సేవ చేసే వాళ్లపై మాత్రం దాడి చేయటం సిగ్గు చేటన్నారు. ఈ దాడికి ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఎన్ని దాడులు చేసిన సరే, ప్రజల వద్ద బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరన్నారు. కాంగ్రెస్ చేతగాని, పాలనను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇటువంటి మూర్?లు ప్రజాపాలన అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని, ఇటువంటి దాడులను మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు ప్రతీ ఒక్కరూ ఖండించాలని వారు కోరారు.

# వరద సృష్టించిన విషాదం జీవితకాలం పోదు

**-ఒక్కో కన్నీటి కథ కలలో కూడా మరుపు రానిది, -బాధిత కుటుంబాల దత్తత తోనే సమస్య తీరిపోదు**
**-ప్రభుత్వం పార్టీలు సంస్థలు కాదు అందరూ సహకరించాల్సిందే**
**-ప్రముఖ విద్యావేత్త న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్**



**ఖమ్మం సెప్టెంబర్ 3 :సూర్య (మేజర్ న్యూస్)-**
జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో ఇటీవల కురిసిన కని విని ఎరుగని వర్షం , వరద సృష్టించిన విధ్వంసం కారణంగా సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ వారి విషాదం జీవితకాలం పోదు, ఒక్కొక్క కన్నీటి కథ కలలో కూడా మరుపు రానిది , ప్రభుత్వం ,పార్టీలు, సంస్థలు ఇలా అందరూ సహకరించినా వారి నష్టాన్ని పూడ్చలేరు. అలాగే బాధిత కుటుంబాల ను దత్తత తీసు కున్నా కూడా పూర్తిగా సమస్య పరిష్కారం కాదు .ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి మానవతా ధర్మంగా స్పందించినప్పుడే వారి కష్టం, నష్టం, రోదన, వేదన కొద్దిగా తగ్గించ వచ్చు నేమే కానీ పూర్తిగా కాదని ప్రముఖ విద్యావేత్త , న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తన ఆవేదన ,ఆందోళన నను ప్రకటించారు. 40 ఏళ్లలో చాలామంది ఇటువంటి వర్షం, వరద బీభత్సవాన్ని చూడలేదని వాక్యానించడం , అంచనాలు లేనివిధంగా కేవలం కట్టు బట్టలు తప్ప మరేమీ మిగల్చని ఈ సమయంలో యుద్ధ ప్రతిపాదికపై వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వీటికి కన్నీటికి కులం, మతం ,వర్గం ,రాజకీయం, ప్రాంతీయం అంటూ ఏమీ లేదని ఈ వర్షం ,ఈ వరద స్పష్టం చేశాయని తన ప్రకటనలో మహమ్మద్ అసద్ పేర్కొన్నారు. ఇళ్లలోని మంచాలు, టీవీలు, ఫ్యామిలీ, బీరువాలు, బియ్యం ,ఉప్పు ,పప్పు, డబ్బులు.... ప్రతిదీ కొట్టుకు పోగా నిర్జీవంగా కనిపిస్తున్న బాధితుల గోడు కఠిన శిలనైనా కరిగించే విధంగా ఉందని, వారిని ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ఈ సందర్భంగా పోటీ పడాలని పిలుపునిచ్చారు. కాగా , ఈ వరద ప్రభావిత ప్రాంతాలలో పలు షాపుల వారూ పాలు ,ఉల్లి ,కూరగాయలు, గుడ్లు వగైరా రేట్లను పెంచి బాధితుల నుండి సొమ్మును ఆశించటం అత్యంత నీచమని స్పష్టం చేశారు. కేవలం పది రోజుల వ్యవధిలో పెళ్లి జరగాల్సిన ఆడ పిల్ల ఇంటిలో కూడా పూచిక పుల్లను కూడా మిగల్చని ఈ వరద నూ తమకు అవకాశం గా మలుచుకొని నిలువు దోపిడీ చేద్దామనుకుంటున్నా ఇలాంటి షాపుల యజమానుల పట్ల సివిల్ సప్లై శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సర్టిఫికెట్లు కూడా ఈ వరదలో కొట్టుకు పోయిన నేపథ్యంలో అడ్మిషన్లకు, స్కాలర్షిప్లకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఆయా విద్యార్థులకు వెంటనే సర్టిఫికెట్లు అందించే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో సంపన్నులు సైతం నిమిషాల వ్యవధిలో రోడ్డున పడటం ప్రకృతి పగ పడితే మానవ మాత్రులు తపించుకోవడం అసాధ్యం మని ఈ ఉదంతం ఓ గుణ పాఠం నేర్పిందన్నారు. పార్టీలు , రాజకీయాలు పక్కన్న బెట్టి ప్రతి ఒక్కరూ తమ చేత నయిన సహాయం చేయాలనీ పిలుపు నిచ్చారు.

# గురుకుల బాలికల కళాశాలలో సీట్ల భర్తీకి నేడే చివరి అవకాశం

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) -**
పట్టణపరిధిలో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో మిగిలిపోయిన ప్రథమ సంవత్సరము ఖాళీ ఎంపీసీ, బైపిసి, ఎం ఎల్ టి సీట్లను భర్తీ చేయుటకు సెప్టెంబర్ 4వ తేదీ బుధవారం స్పాట్ అడ్మిషన్ జరుగునని మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మైథిలి ఒక ప్రకటనలో తెలియజేశారు . కావున ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్ టిసి, క్యాస్ట్, స్టడీ, మార్క్స్ మెమో, ఆధార్ కార్డు, మెడికల్ సర్టిఫికెట్ లతో హాజరు కావాలన్నారు. మొత్తం ఖాళీల సంఖ్య బైపిసిలో 3, ఎంపీసీలో2, ఎంఎల్టి లో 3 సీట్లు కలవని తెలిపారు. బైపిసిలో ఎస్సీ 1, ఎస్టి 1, బీసీ 1, ఎంపీసీలో ఎస్సీ1, ఎస్టి1, ఎం ఎల్టిలో ఎస్సీ 2, ఎస్ టి1 ఖాళీలు ఉన్నాయని తెలియజేశారు. పూర్తి సమాచారం కొరకు 9704550209. నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడిని ఖండించిన కూసన



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-**
ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, సబిత ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలపై, చేసిన రాళ్ళ దాడిని టిబిజికెఎస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, బాబుక్యాంప్ మాజీ ఎంపీటీసీ కూసన వీరభద్రం ఖండించారు. జిల్లాలో వరద బాధితుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని సహాయము అందని ప్రజలకు ధైర్యం చెప్పడానికి వచ్చిన తమ నాయకులపై కాంగ్రెస్ గుండాలు దాడిచేయడం సిగ్గుమాలిన చర్యగా పరిగణిస్తామన్నారు. ఖమ్మం ప్రజలు ప్రతి ఒక్కటీ గమనిస్తూనే ఉంటారని భవిషత్ లో కాంగ్రెస్ సంగతి ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

# భారీ వర్షాలకు కూలిన కేటీపీఎస్ గోడ



**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్) -**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల మూలంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్( కేటీపీఎస్) అను బంధ సీ కాలనీ గోడ కూలిపో యింది. టీజీ జెన్కో ట్రైనింగ్ సెం టర్ సమీపంలో దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ గోడ భారీగా వచ్చి న నీటి కోసివేత మూలంగా కూలి పోయింది. విషయం తెలుసుకు న్న అధికారులు గోడ కూలిన ప్రదేశాన్ని సందర్శించారు.

# ఈనెల 5వ తేదీన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-**
సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంక టేశ్వర చారి తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించి 23 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసామని డిఈఓ తెలి పారు. గత రెండు సంవత్సరాలు నుండి వివిధ కారణాలవల్ల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకో లేక పోయామని కావున గత రెండు సంవత్సరాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికై పురస్కారాలు అందుకోకుండా ఉన్న ఉపాధ్యాయులను కూడా ఈ సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో కలెక్టర్ ఆధ్వర్యంలో సత్కరించనున్నామని డీఈవో తెలిపారు. 2023 వ సంవత్సరానికి సంబంధించి 34 మందిని అదేవిధంగా 2022వ సంవత్సరానికి సంబంధించి 43 మందిని మొత్తం మూడు సంవత్సరాలకు కలిపి 100 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించనున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో సెప్టెంబర్ 5తేదీ మధ్యాహ్నం మూడు గంటల నుండి కలెక్టరేట్ మీటింగ్ హాల్లో ఈ కార్యక్రమం జరగనున్నదని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



## పెంట్లంలో ఎన్సీడీ క్యాంప్..

### ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– వర్షాకాలం దృశ్య గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని వైద్య-పంచాయితీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పెంట్లం పంచాయితీలో ఎర్రగుంట పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ కె ప్రియాంక ఆధ్వర్యంలో ఎన్సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి దగ్గు, జలుబు, జ్వరం, సాధారణ వ్యాధులు, గర్భిణీలను పరీక్షించి ఔషధాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్, పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స అందించవచ్చని తెలిపారు. రక్తపోటు, మధుమేహం




ఉన్నవారు క్రమం తప్పకుండా మందులు వాడాలని, అప్పుడే అవి నియంత్రణలో ఉంటాయన్నారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులు ఎర్రగుంట పీహెచ్సీలో పరీక్షలు చేయించుకొని ఔషధాలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు వైద్యుల సలహాలు మేరకే మందులు వాడాలని, ఎర్రగుంట పిహెచ్సిలో సాధారణ కాన్పులు చేస్తారని, సిజేరియన్ కాన్పులు, హైరిస్ గర్భిణీలకు ఎంసిహెచ్ సెంటర్ రామవరం కు పంపించి ప్రత్యేక వైద్యులతో సేవలందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆమె గ్రామంలో ఎంపీడీవో తో కలిసి డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా శుభ్రం చేసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, ప్రకాష్ రావు, రత్తమ్మ, కోటేశ్వరావు నాగజ్యోతి పొన్నారి, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మోదుగు ముత్తమ్మ అకాల మరణం

## నివాళులర్పించిన కాంగ్రెస్ నేత లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** జూలూరుపాడు గ్రామం ఎస్సీ కాలనీలో మోదుగు ముత్తమ్మ మంగళవారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ముత్తమ్మ మండల పరిధిలోని ప్రజలకు సూపరిచితులైన మోదుగు నర్సింహారావు, ప్రసాద్, గోవర్ధన్ ల మాతృమూర్తి. మోదుగు ముత్తమ్మ పార్థివాదేహాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, ముత్తమ్మ కుమారులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, నున్న రంగారావు,ఉద్యమకారుడు వేల్పుల నర్సింహారావు, నర్వనేని పుల్లారావు, యల్లంకి చిన్న నాగేశ్వరావు,పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, మోదుగు సుగుణ రావు, మిరియాల కిరణ్ కుమార్,కోట కుమార్ బాబు, మోదుగు మణికుమార్, మంద పెద్ద నరసింహారావు, పోతురాజు నరసింహారావు, మంద దేవేందర్ తదితరులు ఉన్నారు.

# వరద బాధితులను ఆదుకోవాలి



రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే రేగా

అదుపులోకి తీసుకున్న పోలీసులు.

**మణుగూరు,సూర్య (మేజర్న్యూస్)–** మణుగూరు పట్టణంలో పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో వరద బాధితులను ఆదుకోవాలని, వరద ప్రాంతాల్లో నిర్వాసితులకు భోజన వసతి ,మంచినీటి వసతిని కల్పించాలని, వరద బాధితులకు నష్టపరిహారం అందించాలని రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. బిఆర్ఎస్ నాయకులను రోడ్డుపై కూర్చోవడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలగడంతో మణుగూరు సిఐ సోమ సతీష్ ఆధ్వర్యంలో రేగా కాంతారావుని బలవంతంగా పోలీస్ సిబ్బంది పోలీస్ వాహనం ఎక్కించి స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ గత వారం రోజులుగా తీవ్రమైన వర్షాలు కురుస్తూ పినపాక నియోజకవర్గం అతలాకుతలమైందన్నారు. దీంతో మణుగూరు మున్సిపాలిటీ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురికివాడల్లో ఉన్న ప్రజల ఇళ్లల్లోకి నీళ్లు చేరి ఇంట్లో ఉన్న బియ్యం తడిసి ముద్దయిపోయి ఇంట్లో బట్టలు వస్తువులు తడిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ వరదల వల్ల ముగ్గురు చనిపోయారని, ప్రభుత్వానికి మాత్రం ఏం పట్టనట్టుగా ఉందని, తక్షణమే ప్రభుత్వం వరద బాధితులు ఆదుకోవాలని, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పునర్దించాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తానని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వట్టంరాంబాబు, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘ అధ్యక్షుడుకుర్రి నాగేశ్వరరావు, అడప అప్పారావు, యాదగిరి గౌడ్, ముద్దంగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చింతలచెరువుకు గండి పడకుండా చర్యలు చేపట్టిన రెవెన్యూ అధికారులు




**బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్)–** మండల పరిధిలోని సంజీవరెడ్డిపాలెం సమీపంలోని చింతలచెరువు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిస్థాయిలో నిండి గండి పడేందుకు సిద్ధంగా ఉంది. ఈ సమాచారం అందుకున్న తహశీల్దార్ ముజాహిద్ సోమవారం సిబ్బంది, రైతులతో కలిసి అక్కడకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. అయితే మంగళవారం ఆస్ఐలు నర్సింహారావు, ముత్తయ్య, సిబ్బందితో తహశీల్దార్ ముజాహిద్ వెళ్లి చెరువు సమీపంలో టిప్పర్లతో మట్టి పోయించి జేసీబీలతో చదును చేయించి గండిపడకుండా చర్యలు చేపట్టారు. దీంతో చింతలచెరువు ఆయకట్టు పరిధిలోని రైతులు రెవెన్యూ అధికారులు, సిబ్బంది పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# పోషకాహారంపై అవగాహన

**అశ్వారావుపేట, సూర్య (మేజర్న్యూస్)–** పోషణ మాసం సందర్భంగా అశ్వారావుపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ వరలక్ష్మి పోషకాహారం పై అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని జమ్మిగూడెం సెక్టార్ నందుగల నారావారిగూడెం కాలనీ, కేశప్పగూడెం, పాపిడిగూడెం అంగన్వాడి కేంద్రాల్లో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ వరలక్ష్మి మాట్లాడారు. అందరి భాగస్వామ్యం చేస్తూ ప్రతి ఇంటికి పోషకాహారంపై సమాచారం ఇస్తూ లబ్ధిదారులందరికీ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పిల్లల బరువులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు, అంగన్వాడి కేంద్రాలను ఫ్రీ ప్రైమరీ స్కూల్గా



రూపొందించబడుతుందని ప్రతి ఒక్క బిడ్డ అంగన్వాడి కేంద్రంలో విద్యను అభ్యసించే విధంగా నూతన జాతీయ విద్యా విధానం అమల్లోకి వచ్చిందని అన్నారు. కొత్త సిలబస్ మొదలగు విషయాలను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త, అంగన్వాడి టీచర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పైడి సాయి కుమార్ జన్మదిన వేడుకలు

## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలురొట్టె పంపిణీ





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తనయుడు యువ నాయకుడు పైడి సాయి కుమార్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సుమారు 50 మంది రోగులకు ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాలు రొట్టెలను పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో పైడి సాయి కుమార్ స్నేహ బృందం ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి పైడి సాయి కి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రెస్ క్లబ్ పాత్రికేయులు, మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాయిల నరసింహారావు, పానుగంటి లోకేష్, తదితర మిత్రులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను రెవెన్యూ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా వినాయకపురం గ్రామానికి చెందిన దేరంగుల దుర్గారావు ఇసుకను తరలిస్తుండగా తహశీల్దార్ కృష్ణప్రసాద్ దాడి చేసి పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్ను సీజ్ చేసి అశ్వారావుపేట రెవెన్యూ కార్యాలయానికి తరలించారు. మండల పరిధిలోని నారాయణపురం దగ్గర కంభంపాడు గ్రామ సమీపంలో అక్రమ మట్టితోలకాలు చేస్తుండగా తహశీల్దార్ అడ్డుకున్నట్లు సమాచారం.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో ఇటీవల నూతనంగా ప్రారంభమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. కనీస సౌకర్యాలు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ద్వారా పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి రాగా వెంటనే అధికారులను మౌళిక వసతుల కల్పనకు హాస్టల్ ఫర్నిచర్ కు అయ్యే ఖర్చును పూర్తి ఎస్టిమేషన్ వేసి తనకు నివేదిక ఇవ్వాలని అన్నారు. ఆ నివేదికను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వెంటనే నిధులు మంజూరు చేపించి పూర్తి స్థాయి వసతులు కల్పించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, స్థానిక కాంగ్రెస్ నాయకులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెదవాగు రింగుబండను పరిశీలించిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం మండలంలో పర్యటించారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు గుమ్మడవల్లి పెద్దవాగు ప్రాజెక్టు గండిపడి పూర్తిగా తగ్గిపోవడం జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి రూ. 3. 50కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించారు. వెనువెంటనే మళ్లీ భారీ తుఫాన్ రావడంతో పనులు మధ్యలోనే ఉండటం వలన రింగుబండ ప్రాంతం తెగిపోవడం జరిగింది. కాగా మంగళవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రింగుబండ ప్రాంతాన్ని మరియు ప్రాజెక్టును పరిశీలించారు. వాతావరణం అనుకూలించిన వెంటనే ఆలస్యం చేయకుండా రింగు బండను పూర్తి చేసి దిగువనున్న రైతులకు నీరందించాలని రాత్రి పగలు అనే తేడా లేకుండా రింగుబండ పనులు రెండు మూడు రోజుల్లో పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పరిసర ప్రాంత గ్రామస్తులు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు కాలువకు గండి

### 100 ఎకరాల్లో నీట మునిగిన వరి పత్తి... ఆందోళనలో రైతులు





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామ శివారు మీదుగా వెళుతున్న సీతారామ ప్రాజెక్టు కాలువకు మంగళవారం గండి పడింది. దీంతో సుమారు 100 ఎకరాలకు పైగా వరి, పత్తి, పంటలు నీట మునిగాయి. ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టును ప్రారంభించారు. ప్రారంభించి రెండు నెలలు గడవక ముందే కాలువకు గండ్లు పడటంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వరి పత్తి పంటలపై వేళల్లో పెట్టుబడులు పెట్టామని. ఇప్పుడు కాలువకు గండి పడి పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కాలువ గండిని పూడ్చి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యే మాటను సైతం లెక్కచేయని కాంగ్రెస్ నాయకులు





### కాంగ్రెస్ నాయకులు తీరు పట్ల అధికారులు సైతం అసహనం

### సీనియర్ కాంగ్రెస్ నాయకులు సైతం ఆగ్రహం

### ఎమ్మెల్యే వచ్చేది లీడర్లతో ఫోటోలు దిగటానికా సమస్యలు తీర్చడానికా

### ఫోటోల మోజులో ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తెస్తున్న నాయకులు

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** ఎమ్మెల్యే తమ ప్రాంతానికి వస్తున్నారంటే ప్రజలు కూడా తమ సమస్యలను నేరుగా ఆయన దృష్టికి తీసుకెళ్తే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తారు. కానీ ఇక్కడ కాంగ్రెస్ నాయకుల తీరు పట్ల మండల ప్రజలతోపాటు అధికారులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు.. వివరాల్లోకి వెళితే అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలోని కొంతమంది కాంగ్రెస్ నాయకులు తీరు పట్ల మండల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు, పట్టించుకోవడంలేదని కనీసం ఎమ్మెల్యే మా ఊరుకొస్తే మా మా బాధలు చెప్పుకుందాం అనుకుంటే ఇక్కడున్న కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఆయనను చుట్టుముట్టి ఫోటోల కోసం పోటీ పడుతున్నారు. దీంతో మేము ఎమ్మెల్యేను కలిసి మా సమస్యలు చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఎమ్మెల్యే వచ్చేది మా సమస్యలు తెలుసుకుని తీర్చడానికా లేక నాయకులతో ఫోటోలు దిగడానికా అని ప్రశ్నిస్తున్నారు. అలాగే అధికారులు సైతం ప్రోటోకాల్ కార్యక్రమాల్లో తమను కూడా లెక్కచేయకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని బహిర్గతంగానే ఆరోపిస్తున్నారు. ఇటీవల ఆగస్టు 15న రెవెన్యూ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అధికార పార్టీ నాయకులు ప్రదర్శించిన తీరే దీనికి అద్దం పడుతుంది.

### ఎమ్మెల్యే ఆదేశాలు సైతం బేకతారు

తొలినాళ్లలో మొదటిసారిగా శాసనసభ్యుడిగా జారే ఆదినారాయణ ఎన్నికై చంద్రుగొండ మండల పర్యటనకు వచ్చినప్పుడు సీతాయిగూడెం గ్రామంలో స్వయంగా కార్యకర్తలకే ఆయన ఓ ఆదేశం ఇచ్చారు. తాను అందరి లెక్క ఫోటోలకు ఫోజులు ఇచ్చే వాడిని కాదన్నారు. నేను పర్యటించే ప్రాంతాల్లో ఆ ప్రాంతానికి సంబంధించిన గ్రామస్తులు, అధికారులు, అక్కడి లోకల్ నాయకులు మాత్రమే ఉండాలని సూచించారు. అయినా కూడా అవి తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో వీరి తీరు పట్ల ఎమ్మెల్యేకు సైతం చెడ్డ పేరు వస్తుందేమోనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### పాత కాంగ్రెస్ నాయకులు సైతం అసహనం

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా 10 సంవత్సరాలు పార్టీలో ఉంటూ పార్టీ కార్యకర్తలను ఓటు బ్యాంకు ను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను సైతం గుర్తించకపోవడంతో వారు సైతం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే గెలుపు కోసం గ్రామాల్లో అహర్నిశలు కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం జరిగిందన్నారు. కానీ నేడు కొంతమంది కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకుల వల్ల గ్రామాల్లో ఉన్న సమస్యలను మేము ఆయన దృష్టికి తీసుకెళ్దాం అనుకుంటే కనీసం మమ్మల్ని కూడా దగ్గరికి వెళ్ళనీయకుండా కొంతమంది వ్యవహరిస్తున్న తీరు తమను కూడా బాధ కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలకు, గ్రామస్తులకు, మేమేం సమాధానం చెప్పాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇక మంత్రి ఎంపీ పర్యటన సమయంలో వారిని కూడా కలిసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. మేమే స్వయంగా వెళ్లి మాజీ ప్రజాప్రతినిధులం, పలాన గ్రామ నాయకులమని చెప్పుకునే దుస్థితి ఏర్పడిందన్నారు. విరి తీరు పట్ల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శాసనసభ్యులు మండలపై ప్రత్యేక దృష్టి సారించి స్థానిక ప్రజలను నేరుగా కలిసి సమస్యలు తెలుసుకునే సమయంలో ఆ గ్రామానికి చెందిన నాయకులతో చర్చించి స్థానిక స్థితిగతులపై అధ్యయనం చేయాలన్నారు. లేకపోతే రాబోయే స్థానిక సంస్థల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

## వరద బాధితులను ఆదుకోండి

### ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్రంలో వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు, నిరాశ్రయులు ప్రతి కుటుంబానికి రూ 1లక్ష ఆర్థిక సహాయం చేయాలని, ఆస్తి నష్టం అంచనా వేసి తగిన సహాయం అందించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరదలో చిక్కుకున్న ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొని సౌకర్యాలు కల్పించాలని, వాతవరణ శాఖ మరో ఐదు రోజులు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ప్రకటన చేసినందున ప్రభుత్వం తక్షణమే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లు వరదలను రాజకీయం చేస్తున్నాయని, ఒకరినొకరు నిందించుకునే సమయం కాదని, ఇది ప్రకృతి ప్రకోపం కాదని, పాలకుల తప్పిదమని,రియల్టర్ల ధన దాహం,అదికారుల అలసత్వమని గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం ఫలితమే నేడు పదుల సంఖ్యలో ప్రాణాలు, వందలాది కుటుంబాలు నిరాశ్రయులు, లక్షలాది ఎకరాల పంట నష్టం, వేలాది కోట్ల ఆస్తినష్టానికి కారణమన్నారు. వరదల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు పెట్టి వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, సాయి, జంగం జెస్వంత్, గోపి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మోదుగు ముత్తమ్మకు నివాళులర్పించిన యల్లంకి సత్యనారాయణ



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** జూలూరుపాడు ఎస్సీ కాలనీలో మంగళవారం తెల్లవారుజామున మోదుగు ముత్తమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు. ముత్తమ్మ అకాల మరణం చెందిన సమాచారం తెలిసిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,సొసైటీ డైరెక్టర్ యల్లంకి సత్యనారాయణ ముత్తమ్మ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ముత్తమ్మ కుమారులైన మోదుగు నరసింహారావు, ప్రసాదు,గోవర్ధన్ లను పరామర్శించారు. ఆమె మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ సాయిల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి నవీన్, ఇస్రం రవి, గోలి వీరభద్రం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన దళ, మిలీషియా సభ్యులు

### ప్రభుత్వం తరపున మంజూరైన రివార్డులను అందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్‌)** – ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు దళసభ్యులతో పాటు మరో ఏడుగురు మిలీషియా, కమిటీ సభ్యులకు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు చెక్కుల రూపంలో రివార్డ్ నగదును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కాలం చెల్లిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక, మావోయిస్టు పార్టీ అగ్రనాయకుల వేధింపులు తట్టుకోలేక లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించి, వారు మెరుగైన జీవితాన్ని గడిపే విధంగా కృషిచేయడంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత సిపిఐ మావోయిస్టులు కేవలం తమ ఉనికి కోసమే అమాయకులైన ఆదివాసి ప్రజలకు మాయమాటలు చెప్పి బలవంతంగా పార్టీలోకి చేర్చుకుని వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నారన్నారు. లొంగిపోయి సాధారణ జీవితం గలపాలనుకునే మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు తమ బంధుమిత్రుల ద్వారా గాని, దగ్గర్లోని పోలీస్‌స్టేషన్లో గాని, పోలీసు అధికారుల వద్ద గానీ నేరుగా లొంగిపోవాలని ఈ సందర్భంగా ఎస్పి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్‌పంకజ్, భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్‌సంక్వర్, దుమ్ముగూడెం సీఐ అశోక్, ఎస్సై వెంకటప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ పట్టివేత

### టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ రమేష్




**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్‌)** – కొత్తగూడెం టూటౌన్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కొత్తగూడెం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని రామవరం ఏరియాలో నెహ్రూబస్తీలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్‌ని పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను 2 టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ వెల్లడించారు.. పిడిఎస్ రైస్‌ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు రామవరంలోని నెహ్రూబస్తీకి చెందిన ఎస్.కె.యాకూబ్‌పాషా ఇంటి వద్ద ఆయనతో పాటు ఏన్కూర్ మండలం, కేసుపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు పగడాల నరేష్, సిద్దల కాంతారావు, జెర్రిపోతుల హరీష్, మందనపు ఆదర్శ్, కేలోతు సక్రియలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుంచి ఒక అశోక్‌లేలాండ్ వెహికల్ ట్రాలీ, ఒక బొలెరో వ్యాన్, బొలెరో కారుతో పాటు 57 క్వింటాళ్ల బరువు గల 114 పిడిఎస్ రైస్ బ్యాగులను స్వాదీనం చేసుకున్నామన్నారు వాటి యొక్క విలువ సుమారుగా రూ.1,48,200/-లు ఉంటుందని తెలిపారు.

# సాహిత్యం ముందు తరాలకు ఆదర్శం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్‌) – సాహిత్యం భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని దీనితోపాటు నైపుణ్యం కూడా ఉంటే భవిష్యత్తు ఉజ్వాలంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం అనందఖని లోని టీచర్స్ ట్రైనింగ్ సెంటర్‌లో తెలంగాణ సాహిత్య పరిషత్ హైదారాబాద్ వారు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా చరిత్రను గ్రంథస్థం చేసి భావితరాలకు అందించడం శుభదాయకమని, మన జిల్లాలో ఎంతో సాహిత్యం, చరిత్ర ఉందని దానిని విద్యార్థులకు ఉపాధ్యాయులే అందించాలని సాహిత్యం ద్వారా విద్యార్థులలో మంచి నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లావిద్యాధికారి యం.వెంకటేశ్వరాచారి, సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జుర్రు చెన్నయ్య, నవభారత్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌బాబు, జిల్లా మానిటరింగ్ అధికారి గ్రంథ కన్వీనర్ డాక్టర్ సిద్దాంతపు ప్రభాకరాచార్యులు, కోర్ కమిటీ సభ్యులు, రచయితలు పాల్గొన్నారు.

# రవాణాశాఖ నిబంధనల ప్రకారమే టాక్సీలు నడుపుతున్నాం

### 40 యేళ్ళుగా బస్టాండ్ సెంటర్ అడ్డాపైనే టాక్సీలు నిలుపుతున్నాం

### టాక్సీ అండ్ ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్‌) – రవాణాశాఖ నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారమే టాక్సీలను నడుపుతున్నామని ప్రయాణీకులకు కూడా ఎలాంటి అసౌకర్యాలు లేకుండా వ్యవహరిస్తున్నామని కొత్తగూడెం టాక్సీ అండ్ ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి.రవి, ఎస్‌.కె.అన్వర్‌లు పేర్కొన్నారు. మంగళవారం బస్టాండ్ ఏరియాలోని టాక్సీ, కార్ల అడ్డా వద్ద నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గత 40 యేళ్ళుగా బస్టాండ్ సెంటర్‌ను అడ్డాగా చేసుకొని టాక్సీలు నడుపుతున్నామని వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చేస్తున్నామన్నారు. గత కొంతకాలంగా కొత్తగూడెం టాక్సీ అడ్డాలో ఉంటున్న కార్ల యాజమానులు, డ్రైవర్లు ఎవరికి ఎలాంటి ముడుపులు చెల్లించలేదని తెలిపారు. జిల్లాలోని నలుమూలల నుండి వస్తున్న కార్లు టాక్సీ అడ్డా మీదనే తమ కార్లను నిలుపుకొని వారు వచ్చిన పనులను చూసుకొని వెళ్లిపోతుంటారని ఆ కార్లకు తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రయాణీకులకు ఇబ్బందులు కలగకుండా వారికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. రవాణాశాఖ అధికారులకు కానీ, ఇతరులకు ఎవ్వరికి ఎలాంటి డబ్బు చెల్లించడం లేదని స్పష్టం చేశారు. కాగా రవాణాశాఖ అధికారులు తమను వారి కార్యాలయానికి పిలిపించి ఎలాంటి అక్రమాలకు పాల్పడరాదని హెచ్చరించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కృష్ణమూర్తి, జియా, ఎండి.ఇబ్రహీం, భరత్‌రెడ్డి, శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

# మహానేత వర్థంతి.. 1000 మందికి అన్నదానం





**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)**– స్వర్గీయ నేత వైఎస్ఆర్ వర్థంతిని పురస్కరించుకొని సీతంపేట బంజర గ్రామంలో 1000 మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరయి ముందుగా మహానేత చిత్రపటానికి పూలమాలవేసి వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలయజ్ఞంతో రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చిన కర్షక భగీరథుడు వైఎస్ఆర్ అంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఎన్నో పథకాలను ప్రజలముందుకు తెచ్చి అపర భగీరథుడిగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడని వైఎస్ఆర్ ని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్. నాయకులు మడిపల్లి శ్రీనివాస్, ధారావత్ శ్రీను,వంగాల.శ్రీను, బాదావత్.రాంబాబు, బాబులాల్, బాదావత్.మత్రూ, గుగులోత్ లక్ష్మా, బాదావత్ రాంకుమార్.బోడ రవి,రాములు,లక్ష్మా,ప్రసాద్ మరియు స్థానిక నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడి హేయమైన చర్య

### మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు



లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)– ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేల లపై, చేసిన రాళ్ళ దాడి హేయమైన చర్యని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు అన్నారు.ఖమ్మం పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ప్రధాన ప్రతిపక్ష నాయకులు పై జరిగిన రాళ్ల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో వరద బాధితుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని సహాయము అందని ప్రజలకు ధైర్యం చెప్పడానికి వచ్చిన తమ నాయకులపై కాంగ్రెస్ గుండాలు దాడిచేయడం సిగ్గుమాలిన చర్యగా పరిగణిస్తామన్నారు. ఖమ్మం ప్రజలు ప్రతి ఒక్కటీ గమనిస్తూనే ఉంటారని భవిష్యత్‌లో కాంగ్రెస్ సంగతి ప్రజాక్షేత్రంలో ప్రజలే బుద్ధిచేపుతారని,ఇటువంటి చర్యలను మేధావులు, విద్యార్థులు ప్రజలు ప్రతీ ఒక్కరూ ఖండించాలన్నారు.

# వాహనం శాశ్వత నమోదుకు వినియోగదారులకు అవగాహన కల్పించాలి

### వాహన డీలర్ల సమావేశంలో ఆర్టీఓ సదానందం



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్‌)** – తాత్కాలిక రిజిస్ట్రేషన్ వ్యవధిలో (30 ఈరోజులు) వాహనం శాశ్వత నమోదుకు వినియోగదారులకు అవగాహన కల్పించాలని ఆర్టీఓ సదానందం తెలిపారు. మంగళవారం కార్యాలయంలో జిల్లా వాహన డీలర్లు, సంస్థలతో ఆర్టీఓ సదానందం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన డీలర్లు తాత్కాలిక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌ను జిల్లాలో సబ్‌డీలర్‌ను కలిగి ఉన్నవారు మాత్రమే పొందటానికి అర్హులని తెలిపారు. వినియోగదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.

# బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డును ఎల్ఐసికి అప్పగించొద్దని సీఐటీయు ధర్నా




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సంక్షేమ బోర్డు ద్వారానే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల అమలు చేయాలని, సంక్షేమ పథకాల అమలును ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్లను రద్దు చేయాలని మంగళవారం ఇల్లందు కార్మిక శాఖ కార్యాలయం ఎదుట సిఐటి ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సహాయ కార్మిక శాఖ అధికారి శర్మ కు అందజేశారు. లేబర్ అసిస్టెంట్ కమిషనర్ ఈ విషయాలని ఏసియన్ డి సి ఎల్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి అబ్దుల్ నబి తెలిపారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు బోర్డు ద్వారానే చేయాలి తప్ప ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్ల ప్రక్రియను రద్దు చేయాలని సంక్షేమ బోర్డు సలహా మండలిని నియమించాలని కేంద్ర చట్టంలోని పెన్షన్ స్కాలర్షిప్లు గృహవసతి అడ్డాలలో సౌకర్యాల కల్పనల వంటివి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిల్ స్కీమును అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న అన్ని రకాల క్లైములను వెంటనే పరిష్కరించాలని ఖాళీగా ఉన్న ఎల్ఓ,ఏసీఎల్, డి సి ఎల్ ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా పరిహారం రూ 10 లక్షలకు పెంచాలని సహజ మరణం పొందితే రూ 5 లక్షలు ఇవ్వాలని, వివాహ ప్రసూతి కానుకలను రూ 1లక్షకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పెట్రోల్ బంకు అడ్డా పైన జరిగిన నిరసన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామ నాగరాజు, ఎండి మహమూద్, బద్రు నాయక్, నరసయ్య, లక్ష్మణ్ పాసి, రాము పాసి, ప్రభుదాసు, వకీల్ నయీమ్, షకీల్, ఎన్ శ్రీనివాస్,సుజాత, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లకు ఐడి కార్డుల అందజేత



**పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) –** పాల్వంచ ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాసనగర్ కాలనీ సమీపంలోని రిసార్ట్స్లో ఫోటో, వీడియోగ్రాఫర్లకు జిల్లా నాయకులు ఐడి కార్డులను అందచేశారు. మంగళవారం జిల్లా సంఘ అధ్యక్షుడు మైలవరపు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అసోసియేషన్ నిధుల నుండి ఏడుగురు ఫోటోగ్రాఫర్లకు ఒక్కొక్కరికి రూ. 20 వేల చొప్పున రుణాలు అందించారు. ఈ సందర్భంగా భద్రాచలంకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ హరీష్, పాల్వంచకు చెందిన కార్టూనిస్ట్ ఫోటోగ్రాఫర్ షేక్ సుభాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ నాయకులు సారయ్య, సుధాకర్రెడ్డి, వి.రామకృష్ణ, రాజేష్, మోహన్, స్థానిక సభ్యులు ఎస్.వెంకటపతిరాజు, నరేష్, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమ పథకాలు ఎత్తివేసే కుట్రను తిప్పికొట్టండి






## సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్

## ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్లను రద్దు చేయాలి

## లేబర్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్)– కార్మికుల సంక్షేమ పథకాల అమలును ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్, సిఐటియు బాధ్యులు బాల నర్సారెడ్డి అన్నారు. రాష్ట్రం లో సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న పథకాలను ఇన్స్ రెన్స్ కంపెనీలకు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిల్డింగ్ , అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక శాఖా అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జాకీర్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్ మాట్లాడుతూ 1996 కేంద్ర చట్టం ద్వారా ఏర్పడిన రాష్ట్ర సంక్షేమ బోర్డు లను నీరు గార్చడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కొనసాగింపే రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ బోర్డు ద్వారా అమలు జరుపుతున్న పథకాలను ఇన్స్ రెన్స్ కంపెనీల కు అప్పగించడం తప్ప మరొకటి కాదన్నారు. రాష్ట్రం లో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులుంటే 15 లక్షల మంది కార్మికులను మాత్రమే రెన్యువల్ చేశారన్నారు. సంక్షేమ బోర్డు లో ఉన్న కార్మికుల క్లెయిమ్ లు భారీగా పెండింగ్ లో ఉన్నాయని, వాటికి కేటాయించిన బడ్జెట్ ని రాష్ట్ర ప్రభుత్వం వేరే అభివృద్ధి పనులకు మళ్లించిందన్నారు. సంక్షేమ బోర్డు లోని రూ 1350 కోట్లను దారి మళ్లించి, కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. సంక్షేమ బోర్డు సలహా మండలిని ఏర్పాటు చేయకుండా,కార్మిక సంఘాల భాగస్వామ్యం చేయకుండా ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలు బాధ్యత ఇన్స్ రెన్స్ కంపెనీలకు అప్పగిస్తే చిన్న చిన్న కారణాలతో క్లెయిమ్ లను తిరస్కరించే పరిస్థితి ఉండటమే కాక అడ్డగోలుగా షరతులు పెట్టి కార్మికులకు పథకాలు వర్తించకుండా చేసే పరిస్థితి వస్తుందన్నారు. సిఐటియు కన్వీనర్ యం.బీ.నర్సారెడ్డి మాట్లాడుతూ సిఐటియు నాయకత్వం లో పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డుని కాపాడుకోవడానికి సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రమాద మరణం 6 లక్షల 30 వేల నుండి 5 లక్షలకు తగ్గించే ప్రతిపాదన టెండర్లలో ఉన్నదని, వివాహం, ప్రసూతి, సహజ మరణం,పెన్షన్, స్కాలర్ షిప్ లు, గృహ వసతి, అడ్డాలలో సౌకర్యాలు కల్పన వంటివి ఎండమావిలాగా మారిపోయే పరిస్థితి వస్తుందన్నారు. ధర్నా అనంతరం లేబర్ అధికారి ఏసుపాదం కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. స్పందించిన అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి మీ సమస్యలను తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సి ఐ టి యూ పట్టణ కమిటీ సభ్యులు నకిరి కంటి నాగరాజు,బిల్డింగ్ వర్కర్స్ యునియన్ పెయింటర్స్, చాట్ల శ్రీనివాసరావు, దుర్గారావు, రాము, వేణు, జిన్నా, రాజు, రాడ్ బెండింగ్,మార్బుల్,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన గారపాటి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ఖమ్మంలో బిఆర్ఎస్ నేతలపై జరిగిన దాడిని జిల్లా మాజీ దిశ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గారపాటి సూర్యనారాయణ ఒక ప్రకటన లో ఖండించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఖమ్మం లో వరద బాధితులకి సహాయం చేయటానికి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ నేతలపై దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, సబిత ఇంద్రారెడ్డి వాహనాలపై దాడి చేయటం సరైంది కాదన్నారు. ప్రజలకు సహాయం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను చూసి ఓర్వలేక ఈ దాడులు చేస్తున్నారన్నారు. ప్రజలు అంతా చూస్తున్నారని, ఏది మరిచిపోరని, కచ్చితంగా వాళ్ల టైం వచ్చినప్పుడు వాళ్లే సమాధానం చెబుతారన్నారు.

# మాజీ మంత్రులపై దాడులను ఖండించిన జిల్లా మైనారిటీ నాయకులు



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – బిఆర్ఎస్ మాజీ మంత్రుల కారు మీద రాళ్ళ దాడి చేసిన ఖమ్మం కాంగ్రెస్ కౌన్సిలర్, అల్లరి మూకలు దాడులని తీవ్రంగాఖండుస్తున్నామని జిల్లా మైనారిటీ నాయకులు మునీర్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. భౌతిక దాడులకు పాల్పడి రాజకీయాలను దిగజార్చడం మంచిది కాదని కష్టాల్లో ఉన్న ఖమ్మం ప్రజానికానికి భరోసా ఇవ్వడం మానేసి భయభ్రాంతులకు గురిచేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు ఛీ కొట్టేలా చేసుకుంటున్నారన్నారు. జిల్లాలో వరద బాధితుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని సహాయము అందని ప్రజలకు ధైర్యం చెప్పడానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గుండాలు దాడిచేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఇలాంటి దాడులు చేసినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీ భయపడదన్నారు. ప్రతిపక్ష నాయకులపై రాళ్ల దాడి చేయడం ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు.

# కేవికి తెలంగాణ సారస్వత పరిషత్తు సత్కారం

## సన్మానించిన జిల్లా కలెక్టర్..



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** విశ్రాంత సింగరేణి కాలరీస్ ఉపాధ్యాయులు కొత్త వెంకటేశ్వర్లు (కే వి)ని కొత్తగూడెంలో మంగళవారం తెలంగాణ సారస్వత పరిషత్తు సత్కరించింది. తెలంగాణ భాషా సాహితీ సాంస్కృతిక రంగాల అభివృద్ధి కి గత ఆరు దశాబ్దాలుగా కృషి చేస్తున్న సారస్వత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం లో 33 జిల్లాల చరిత్ర ప్రాశస్త్యాన్ని గ్రంధస్తం చేసేందుకు జిల్లాలసమగ్ర స్వరూపం వృద్ధి కి స్వర్గ ధామం.. భద్రాద్రి జిల్లా.. అనే వ్యాసాన్ని రాశారు. ఆ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే వి కలం నుండి జాలువారిన గ్రందంలో వ్యాసం ప్రచురించబడిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్తు కార్యదర్శి చెన్నయ్య. డి ఈ ఓ వేంకటేశ్వర చారీ వివిధ సంస్థల అధికారులు పాల్గొన్నారు.